IRS PUBLICATIONS
e-mail: irspublications123@gmail.com

http://www.suryavastavam.in.

Truth of News

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

శుక్రవారం | 21 జూన్ 2024 | తిరుపతి

సంపుటి 1 | సంచిక 17

పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Tirupati, Guntur, Nellore, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi




"నాడు కడప ఎస్పీ – నేడు రాష్ట్ర డిజిపి"







# ఏపి అంటేనే పోలవరం..అమరావతి

- ఈ రెండో రాష్ట్రానికి జీవనాడి
- అమరావతి నిర్మాణం కోసం ఇక ప్రత్యేక శ్రద్ధ
- రైతుల త్యాగం మరువలేనిదని వెల్లడి
- అమరావతిలో పర్యటించిన సిఎం చంద్రబాబు



అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : ఏపీ అంటే అమరావతి, పోలవరం అని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. ఈ రెండూ జీవనాడి అని అన్నారు. గురువారం అమరావతి నిర్మాణాల పరిశీలన అనంతరం సీఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో చంద్రబాబు మాట్లాడారు అమరావతి రైతులు 1631 రోజులు ఆందోళన చేశారు. ఈ సంఖ్య కలిపితే వైకాపాకు వచ్చిన సీట్లకు సరిపోలుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాజధాని పూర్తవుతుందనే నమ్మకంతో పోరాటాన్ని విరమించారు. రైతులందరికీ మనస్ఫూర్తిగా నమస్కారాలు. ఏపీ అంటే అమరావతి, పోలవరం. ఎవరూ పక్క రాష్ట్రాలకు వలస వెళ్లకుండా ఉండాలనే ఉద్దేశంతో ఇక్కడ రాజధాని నిర్మాణం చేపట్టామని అన్నారు. పోలవరం పూర్తయితే రాష్ట్రం మొత్తానికి నీరు వస్తుందనే ఉద్దేశంతో దానిని పూర్తి చేసేందుకు ప్రాధాన్యత ఇచ్చాం. పోలవరం పూర్తయితే రాయలసీమ రతనాల సీమగా మారుతుంది. అందుకోసం విభజన చట్టం తోడ్పాటు తీసుకున్నాం. పోలవరాన్ని వైకాపా ప్రభుత్వం గోదారిలో కలిపేసింది. రాష్ట్రానికి వరంగా మారాల్సిన పోలవరం శాపంగా మారింది. ఇటీవల ఎన్నికల్లో కూటమికి చరిత్రలో ఎన్నడూ కనీవినీ ఎరుగని విజయం ప్రజలు కట్టబెట్టారు. వైకాపా 11 సీట్లకే పరిమితమైంది. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి ముఖ్యమంత్రి అయితే ఎలా ఉంటుందో గత అయిదేళ్లు ప్రత్యక్షంగా 3లో





# బీసీ స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్

## – రాష్ట్ర బిసి,ఇడబ్ల్యుఎస్,చేనేత జౌళిశాఖల మంత్రి ఎస్.సవిత

అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : రాష్ట్రంలోని బీసీ స్టడీ సర్కిళ్లలో వెనకబడిన తరగతుల విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందించే దస్త్రంపై తొలి సంతకంతో రాష్ట్ర వెనకబడిన తరగతుల సంక్షేమం,ఇడబ్ల్యుఎస్ మరియు చేనేత జౌళి శాఖల మంత్రిగా సంజీవిరెడ్డిగారి సవిత బాధ్యతలు చేపట్టారు.ఈమేరకు గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో ఆమె మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బిసి స్టడీ సర్కిళ్ళలో ఉచిత డీఎస్సీ కోచింగ్,ఎన్టీఆర్ విదేశీ విద్య పథకం కొనసాగింపు పథకాలపై మొదటి,ద్వితీయ సంతకాలు చేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరుద్యోగుల కోసం మెగా డీఎస్సీ ఫైల్ పై తొలి సంతకం చేశారని,ఆయన అడుగుజాడల్లో వెనకబడిన తరగతుల్లోని నిరుద్యోగులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ ఫైల్ పై తొలి సంతకం చేశానన్నారు. అదే విధంగా 2014-19లో 2173 మందికి విదేశాల్లో చదువుకునే అవకాశం 2లో



# గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

## – ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



విజయవాడ జూన్ 20 (సూర్య వాస్తవం) : ఉపాధి హామీ పథకం నిధులను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖల మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు స్పష్టం చేశారు. ఇందులో భాగంగా గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలని ఆదేశించారు. మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ (సోషల్ ఆడిట్) విభాగం అధికారులతో శ్రీ పవన్ కళ్యాణ్ గారు గురువారం విజయవాడ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. సోషల్ ఆడిట్ ప్రక్రియపై కూలంకషంగా చర్చించారు. సుమారు రెండున్నర గంటలసేపు 3లో

# రెవెన్యూ సేవల్లో ప్రజల భాగస్వామ్యం పెంపొందించి ప్రజలకు చేరువ చేస్తాం

## –రాష్ట్ర రెవెన్యూ,స్టాంపులు,రిజిస్ట్రేషన్ల శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్

అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : రాష్ట్ర రెవెన్యూ శాఖ సేవలు విషయంలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంపొందించి రెవెన్యూ శాఖను మరింత చేరువ చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ భవనంలో వేదపండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర రెవెన్యూ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు అందించే వివిధ రకాల సేవలను మరింత పారదర్శకంగా అమలు చేసి రాష్ట్ర రెవెన్యూ శాఖను దేశానికే ఆదర్శంగా ఉండేలా తీర్చిదిద్దేందుకు అన్నివిధాలా కృషి చేయనున్నట్టు తెలిపారు.ప్రస్తుతం భూముల రీసర్వేలో రైతులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామని అన్నారు.అంతేగాక రెవెన్యూ శాఖలో జవాబు దారీ తనాన్ని పెంపొందించే విధంగా అవసమరైన చర్యలు తీసుకుంటామని మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్రంలో త్వరలో రెవెన్యూ సిబ్బందికి శిక్షణకై ప్రత్యేక అకాడమీని ఏర్పాటు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోనున్నట్టు రెవెన్యూ శాఖామాత్యులు అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.జూన్ 20వ తేదీ రెవెన్యూ దినోత్సవం సందర్భంగా మంత్రి కేక్ కట్ చేసి శుభా కాంక్షలు తెలిపారు. వివిధ రకాల సర్టిఫికెట్లకై ప్రజలు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ 2లో



# గుజరాత్ తరహాలో రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధిపరుస్తాం

## –రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య, ఆహార శుద్ది శాఖ మంత్రి టి.జి.భరత్

అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : పారిశ్రామిక వృద్ధిలో అత్యుత్తమ స్థానాన్ని పొందిన గుజరాత్ రాష్ట్రం తరహాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక రంగాన్ని అభివృద్ధి పరుస్తామని రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ పేర్కొన్నారు. గుజరాత్ లో ఉన్న గిఫ్ట్ సిటీ తరహాలో ఆంధ్ర ప్రదేశ్ లో కూడా గిఫ్ట్ సిటీని ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు. గురువారం ఉదయం 9.00 గంటల సమయంలో వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయం నాల్గో బ్లాక్‌లో రాష్ట్ర పారిశ్రామిక, వాణిజ్య మరియు ఆహార శుద్ధి శాఖ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామికంగా రాష్ట్రాన్ని సమగ్రాభివృద్ధి పర్చేందుకు పటిష్టమైన ప్రణాళికలతో వ్యూహాత్మకంగా ముందుకు అడుగులు వేస్తామన్నారు.



మొదటి పేజీ తరువాయి

## బీసీ స్టడీ సర్కిళ్లలో ఉచిత డీఎస్సీ కోచింగ్

కల్పించిన ఎన్టీఆర్ విదేశీ విద్య పథకాన్ని కొనసాగించ నున్నామని మంత్రి సవిత పేర్కొన్నారు. వెనకబడిన తరగతుల సంక్షేమం కోసం త్వరలోనే బీసీ కమిషన్ ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. 2014-19 లో ఉమ్మడి 13 జిల్లాలకు మంజూరు చేసిన బీసీ భవన్ ల నిర్మాణాలను సైతం పూర్తి చేస్తామన్నారు. ఈ ప్రభుత్వంలో చేనేత కళాకారులు,హస్త కళాకారులకు తగిన సబ్సిడీలు, ప్రోత్సాహకాలు అందిస్తామని హామీ ఇచ్చారు. వారానికి ఒక్కసారైనా సచివాలయ ఉద్యోగులు,రాష్ట్ర ప్రజలు చేనేత వస్త్రాలు ధరించాలని విజ్ఞప్తి చేశారు. బీసీ కులానికి చెందిన మహిళకు వెనకబడిన తరగతుల మంత్రిగా అవకాశం ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. విభజన నాటికి రాష్ట్రంలో ఉన్న32 బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను 106 కి పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిదే అన్నారు. రాష్ట్రం బాగుండాలనే తపన కలిగిన వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. దేశానికి బీసీ నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాష్ట్రంలో తనకు బీసీ సంక్షేమ శాఖకు మంత్రిగా పని చేసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమం మరియు ఇడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.అనంత రాము,చేనేత జౌళి శాఖ ముఖ్య కార్యదర్శి కె.సునీత,ఆశాఖ కమిషనర్ ఎమ్.ఎమ్ నాయక్,బీసీ కార్పొరేషన్ ఎండి జి.సి.కిషోర్ కుమార్,బీసీ సంక్షేమ శాఖ డైరెక్టర్ కృష్ణ మోహన్ మరియు బీసీ సంఘాల నాయకులు,చేనేత కళాకారులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి సవిత ముఖ్య కార్యదర్శి సునీతతో కలిసి మూడవ బ్లాకులోని లేపాక్షి ఎంపోరియంను సందర్శించారు.

## రెవెన్యూ సేవల్లో ప్రజల భాగస్వామ్యం పెంపొందించి ప్రజలకు చేరువ చేస్తాం

తిరగాల్సిన అవసరం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో సర్టిఫికెట్ల జారీకి తగిన కార్యాచరణ చర్యలు తీసుకుంటామని చెప్పారు. భూరికార్డుల్లో ఎవరికి వారు నచ్చిన విధంగా మార్పులు చేర్పులకు అవకాశం లేకుండా బ్లాక్ చైన్ టెక్నాలజీలో రెవెన్యూ రికార్డుల నిర్వహణకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కోర్టు కేసుల సమర్థ నిర్వహణకు ఆన్లైన్ రెవెన్యూ కోర్టు విధానాన్ని తీసుకురానున్నట్టు రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు సకాలంలో అందించేందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి సత్యప్రసాద్ పేర్కొన్నారు. అంతకు ముందు రాష్ట్ర ఇంధనశాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్,ఎంఎల్ఏ ఏలూరి సాంబశివరావు,ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు జి.సాయిప్రసాద్,అజయ్ జైన్,రెవన్యూ శాఖకు చెందిన ప్రభాకర్ రెడ్డి,స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖకు చెందిన రవికుమార్,ఏపి రెవన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఇంకా పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొని మంత్రికి పుష్ప గుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

# అద్భుత ప్రక్రియ యోగ



మానవుల ఆరోగ్యాన్ని,శరీరాన్ని, మనసును అదుపులో పెట్టుకునేలా రూపొందించిన అద్భుత ప్రక్రియ యోగ. ఇది ఎంతో ప్రాచీన కాలం నాటిది. రుషుల సాధనతో యోగా ప్రక్రియను రూపొందించారు. ఇది ప్రపంచానికి భారతదేశం అందించిన మహత్తర ప్రక్రియ. యోగాతో మనిషి శరీరం, మనస్సు, ఆరోగ్యం అదుపులో ఉండగలవు. భారతదేశం చేసిన ప్రయత్నంతో ఐక్యరాజ్యసమితి జూన్ 21న అంతర్జాతీయ యోగగా దినోత్సవంగా గుర్తించింది. దీంతో యోగాకు ప్రాధాన్యంతో పాటు, అంతర్జాతీ యంగా దీనిని ఆచరించే వారి సంఖ్య పెరిగింది. యోగా అనేది 5వేల సంవత్సరాల నుండి భారతదేశంలో ఉన్న జ్ఞానం యొక్కఅంతర్భాగంగా గుర్తించారు. చాలా మంది యోగా అంటే శారీరక వ్యాయామము, కేవలం కొన్ని శారీరిక కదలికలు ,ఇంకా శ్వాస ప్రక్రియ అని మాత్రమే అనుకుంటారు. నిజానికి మానవుని అనంతమైన మేధాశక్తి , ఆత్మశక్తిల కలయికగా నిరూపితం అయ్యింది. విజ్ఞానశాస్త్ర ప్రకారం యోగా అంటేపరిపూర్ణ జీవనసార విధానం. దీనిలోజ్ఞాన యోగము (తత్వశాస్త్రము ), భక్తి యోగము , రాజ యోగం మరియు కర్మ యోగములు ఉన్నాయి. యోగాసనాలు అంటే రాజయోగ పక్రియలో పైన చెప్పిన యోగాలన్నిటిలో సమతౌల్యాన్ని , ఏకత్వాన్ని తీసుకువస్తాయి. యోగా అనేది ఆరోగ్యకరమైన శక్తిని పుంజుకునే ఆనందకర మైన అనుభూతి. ఇది సులభమైన, కష్టతరమైన శ్వాసప్రక్రియతో కూడుకున్నటువంటి పక్రియ. దీనిద్వారా శారీరక , మానసిక సమతౌల్యంఏర్పడుతుంది. ఇది ఒక బహుముఖ ప్రజ్ఞానాన్నికలిగించే కార్యక్రమం. ఇందులో యోగాసనాలు,శ్వాసప్రక్రియ , యోగాకి సంబంధించిన జ్ఞానము. ఇంకా ధ్యానము పొందు పరిచబడి ఉంటాయి. యోగా చేస్తున్న వారిలో మానసిక, ఆరోగ్య సమస్యలు ఉండవని నిరూపితం అయ్యింది. నిత్యం యోగా చేసిన వారు ఆనందంగాను, ఉత్సాహంగానూ ఉండడాన్ని గమనించ వచ్చు. యోగాతో మనస్సు, శరీరం అదుపులో ఉంటుందని కూడా నిరూపితం అయ్యింది. ఇది వేల ఏళ్లుగా ఈ ప్రక్రియ సాగుతోంది. అందుకే ఐక్యరాజ్యసమితి మన వినతిని గుర్తించి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ప్రకటించింది. జూన్ 21నే యోగా దినోత్సవం జరుపుకోవడానికి గల కారణం ఆరోజు ఉత్తరార్ధ గోళంలో అత్యధిక పగటి సమయం కావడమే. ప్రపంచంలోని పలు ప్రాంతాల్లో ఆ రోజుకు ప్రత్యేకత కూడా ఉంటుంది. ఎక్కువ పగటి సమయం ఉన్న రోజుగా గుర్తింపుపొందడంతో అదేరోజును అంతర్జాతీయ యోగా దినోత్సవం గా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితికి ప్రధాని మోదీ సూచించారు. యోగా దినోత్సవం అందుబాటులోకి వచ్చాక దీనిని ఓ కార్యక్రమంగగా కాకుండా నిరంతర ప్రక్రియగా ఆచరించడం మొదల య్యింది. అనేక దేశాలు, దీనిని ఆరోగ్యంలో భాగంగా అమలు చేస్తున్నాయి. ముస్లిం దేశాలు సైతం దీని ప్రాధాన్యాన్ని గుర్తించాయి. దీర్ఘకాలిక రోగాలను సైతం అదుపు చేసే అవకాశం యోగా ద్వారా లభించగలదు. శరీరం సౌష్టవంగా ఉండేందకు కూడా యోగా ఉపయోగపడుతుందిం. ఇది నేర్చుకునే విద్యార్థులకు తమను తాము ఇంటి వద్ద నే చేసుకోవచ్చు. ఇది క్రొతగా నేర్చుకునేవారికి,రోజు సాధన చేసుకునేవారికీ అన్నిరకముల వయసుల వారికి ఉపయోగ పడుతుంది. చేసేవారి జీవన విధానములో ఎన్నో గొప్ప మార్పులు చోటుచేసు కున్నాయి. దీర్ఘ కాలికమైన అనారోగ్యాల నుండి బయట పడ్డారు. ఇంకొందరికి ఇతరులతో మసలుకొనా విధానంలో మార్పులు వచ్చాయి. నెర్చుకునే వ్యక్తులు వారి అనుభూతులని వివవరించారు. వారు ఎంతో సంతోషంగా, ఆతురత తగ్గి,ఓర్పు పెరిగి,కుశల బుద్ధి కలిగి, పరిపూర్ణ ఆరోగ్యాన్ని పొందుతున్నారు. ఇందుకు ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. యోగాలో ఉన్న అద్భుతమేమంటే యోగాసనాలు శరీరానికి ధృడత్వాన్ని, శక్తిని ఇస్తాయి. అందుకే పెద్దవారైన, చిన్నవారైన, ధృడంగాఉన్నవారైన,లేనివారైన ఆసనాలు వేయడానికి ఇష్టపడతారు. సాధన చేస్తున్న కొద్దీ ఆసనాల వెనకాల ఉన్న అంతరార్థం బాగా అవగాహనకు వస్తుంది. ఆసనంలో ఉంటూనే బాహ్యకరమైన శారిరిక క్రమం నుంచి అంతరంగిక పరివక్రుత అనుభూతిలోకి వస్తుంది. యోగ ద్వారా గర్భిణుల ఆరోగ్యం కుదుట పడి, టెన్షన్ల నుంచి బటపడుతున్న తీరు చూస్తున్నాం. అలాగే ఎన్నోరకాల మానసిక రుగ్మతలకు యోగా ద్వారా పరిష్కారం దక్కుతోంది. యోగ మన జీవితంలోని అంతర్భాగమే. యోగ అనేది ఒక్కొక్క రకంగా అర్థమవుతుంది. యోగాలో ప్రధానమైనది ప్రాణాయామం. అనగా ఒకరి శ్వాస మీద పట్టు సాధించడం. ఇంకా శ్వాసను పీల్చే శక్తిని పెంచడం. సరైన శ్వాస పక్రియ శరీరంలోని అధిక ప్రాణవాయువును రక్తంలోనికి, మెదడులోనికి ప్రసరింపచేసి ప్రనసక్తిని పెంపొందిస్తుంది. ప్రాణాయామం అనేక యోగాసనాలు వేయటంలో దోహదపడుతుంది. ఈ రెండింటి సమ్మేళనము ప్రాణాయామం. యోగాసనాలు శరీరానికి మనస్సుకు స్వత్చతను, వ్యక్తిగత అనుసాసనాన్ని ఇస్తాయి. ప్రాణాయామం యొక్క మెళకువ మనలను లోతైన లేదా ఘాఢమైన ధ్యానములోనికి తీసుకువెళుతుంది. యోగ సూత్రాలను సరళంగా, వివరంగా, అందరికి అందుబాటులోనికి తీసుకురావటమే లక్ష్యంగా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. అత్యంత లాభాన్ని నిజజీవితంలో ఎలా అనుభవించగలం అన్న అంశం మీద ఇది కేంద్రీకృతమై ఉంటుంది. ఆరోగ్య సమస్యలు గాని, భావావేశాలు గాని, వ్యక్తిగత జీవితం పైన ప్రభావాన్ని చూపుతుంటాయి. అలాంటి వారు యోగా సాధన ద్వారా ఉపశమనం పొందవచ్చని నిరూపితం అయ్యింది. జీవన సరళిలో చిన్న చిన్న మార్పులతో సమస్యలని సహజంగానే అధిగామించడం సాధ్యమనికూడా తెలుసుకోవచ్చు. నిత్యంయోగా చేస్తూ ఆనందమయ జీవితం పొందడానికి ప్రతి ఒక్కరూ కనీసం ఓ అరగంటయినా కేటాయిస్తే మంచి ఫలితం దక్కవచ్చు. ఏటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రయత్నంగా భావించాలి.

## పోలవరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చేసిన అవినీతిపై త్వరలో శ్వేతపత్రం విడుదల చేస్తాం

### - రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామానాయుడు



అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జీవనాడైన జాతీయ ప్రాజెక్టైన పోలవరం ప్రాజెక్టు ఏడాది లోగా పూర్తి కావాల్సి ఉండగా గత ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రాజెక్టు పనులను అస్తవ్యస్తం చేసి పదేళ్ళు వెనక్కి నెట్టిందని రాష్ట్ర జలవనరుల శాఖమంత్రి నిమ్మల రామా నాయుడు ఆరోపించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నాల్గవ బ్లాకులో వేద పండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రిగా రామా నాయుడు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం ఐదేళ్ళ కాలంలో నీటి పారుదల వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. ముఖ్యంగా ఏడాది వ్యవధిలో పూర్తి కావాల్సిన పోలవరం ప్రాజెక్టును జగన్ ప్రభుత్వం పదేళ్ళకు వెనక్కి నెట్టిందని ఆరోపించారు. అదే విధంగా 2019కి ముందు పోలవరం ప్రాజెక్టులో చేసిన పనులకు కేంద్ర ప్రభుత్వం రీఇంబర్సు మెంట్ కింద విడుదల చేసిన నిధులను వేరే అవసరాలకు మళ్ళించిందని అన్నారు. సియంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు స్వీకరించిన వెంటనే తొలి క్షేత్ర స్థాయి పర్యటనగా పోలవరం సందర్శించారంటే పోలవరం ప్రాజెక్టుకు ఎంతటి ప్రాధాన్యతను ఇస్తున్నారో తెలుస్తోందని పేర్కొన్నారు. పోలవరం ప్రాజెక్టులో గత ప్రభుత్వం చేసిన నిర్లక్ష్యం,అవినీతిపై త్వరలో శ్వేత పత్రం విడుదల చేస్తామని మంత్రి రామానాయుడు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే పోలవరం ప్రాజెక్టులో భాగమైన డయఫ్రమ్ వాల్ కొట్టుకు పోయిందని హైదరాబాదు ఐఐటి నీతి ఆయోగ్ కు నివేదిక ఇచ్చిందని తెలిపారు. మరలా దానికి మరమ్మత్తులు చేయాలన్నా కనీసం 440 కోట్ల రూ.లు అవుతుందని ఒకవేళ కొత్తగా నిర్మించాలన్నా సుమారు 990 కోట్ల రూ.లకు పైగా వ్యయం అవుతుందని మంత్రి రామానాయుడు పేర్కొన్నారు. దీనిపై సవివరంగా సమీక్షించి మరమ్మత్తులు చేయాలా లేక కొత్తగా నిర్మించాలా అనేదానిపై తగు నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలోని రైతాంగానికి తక్షణ ఉప శమనం కలిగించేందుకు వీలుగా వివిధ ఏటిగట్లు పటిష్టీకరణ,షట్టర్లు,గేట్లు వంటివాటి మరమ్మత్తుల నిర్వహణ వాటి పటిష్టీకరణకు అధికారులకు ఆదేశాలిచ్చామని జలవనరుల శాఖమంత్రి రామానాయుడు చెప్పారు. కాలువలు,డ్రైన్లలో గుర్రపు డెక్కు,తూడు తొలగించేందుకు తగిన పనులు చేట్టేందుకు సంబంధించిన దస్త్రంపై తొలి సంతకం చేశామని అన్నారు. గత ప్రభుత్వం లాకులు,షట్టర్లకు మరమ్మత్తులు చేయలేదని కనీసం వాటికి గ్రీజు కూడా పూయలేదని మంత్రి రామానాయుడు ఆరోపించారు. జలవనరుల శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి.సాయిప్రసాద్,ఇఎన్సి నారాయణ రెడ్డి,జలవనరుల శాఖ సలహాదారు పూర్వపు ఇఎన్సి ఎం.వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీధర్ ఇంకా పలువురు అధికారులు,ఇతర ప్రజా ప్రతినిధులు మంత్రికి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విచారణ చేయకుండా ఏదీ తేల్చలేం : నీట్ వివాదంపై విద్యాశాఖ

న్యూఢిల్లీ, జూన్ 20 (సూర్య వాస్తవం) :నీట్ వ్యవహారం దేశవ్యాప్తంగా అలజడి రేపుతోంది. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వివాదంపై బ్రీఫింగ్ ఇచ్చింది. ఈ విషయంలో అప్పుడే ఏదీ తేల్చలేమని స్పష్టం చేసింది. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తేల్చి చెప్పింది. చర్యలు తీసుకోవడంలో ఏ మాత్రం వెనకడుగు వేయమని వెల్లడించింది. పూర్తి వివరాలు ఇప్పుడే వెల్లడిస్తే అది విచారణపై ప్రభావం చూపించే అవకాశముందని తెలిపింది. విద్యార్థుల ఆందోళనను అర్థం చేసుకోగలమని వివరించింది. ప్రస్తుతానికి విచారణ కొనసాగుతోందని స్పష్టం చేసింది. తప్పుని కప్పిపుచ్చుకోవడం సరికాదనే ఉద్దేశంతోనే ఎగ్జామ్ని రద్దు చేశామని వెల్లడించింది. విద్యాశాఖ జాయింట్ సెక్రటరీ గోవింద్ జైస్వాల్ ఈ మేరకు మీడియాతో మాట్లాడారు. ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ ఇచ్చిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకునే పరీక్షను రద్దు చేశామని తెలిపారు. ఈ వివాదాన్ని అఃఎకి అప్పగించామని విచారణ జరుగుతోందని స్పష్టం చేశారు. "ప్రస్తుతానికి ఈ వ్యవహారంపై విచారణ జరుగుతోంది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇప్పుడే చెప్పలేం. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అనేది ప్రత్యేక వ్యవస్థ. దానికంటూ ఓ మెకానిజం ఉంది. దీనంతటిపైనా విచారణ కొనసాగుతోంది. అఃఎ చేతికి ఈ కేసు వెళ్లింది. త్వరలోనే మరోసారి పరీక్ష నిర్వహిస్తాం. ఆ డేట్ని వెల్లడిస్తాం" - గోవింద్ జైస్వాల్, జాయింట్ సెక్రటరీ, కేంద్ర విద్యాశాఖ ఈ సారి ూఓఖీ పద్ధతిలో ఎగ్జామ్ ఎందుకు పెట్టారన్న ప్రశ్నకి సమాధానమిచ్చారు గోవింద్ జైస్వాల్. అందరూ కలిసి ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ఈ సారి నీట్ ఎగ్జామ్కి సంబంధించి పలు సమస్యలు తలెత్తాయని, వాటిలో ఒక్కో సమస్యని పరిష్కరించుకుంటున్నామని వివరించారు.

## రాష్ట్ర చిన్న ,మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్నారై సంబంధాల శాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్



అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : రాష్ట్ర చిన్న ,మధ్య సూక్ష్మ పరిశ్రమల, సెర్ప్, ఎన్నారై సంబంధాల శాఖ మంత్రిగా కొండపల్లి శ్రీనివాస్ రాష్ట్ర సచివాలయంలోని ఐదవ భవనంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. కుటుంబ సమేతంగా సచివాలయం చేరుకున్న మంత్రి వేద పండితుల ఆశీర్వచనాల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం బాధ్యతలు చేపట్టి తొలుత శాఖాపరమైన ఫైల్స్ పై సంతకాలు చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నాకు ఇచ్చిన ఈ బాధ్యతలను అత్యంత క్రమ శిక్షణతో నిర్వహిస్తానని మంత్రి అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి కొత్తగా మూడు శాఖలను సమన్వయం చేస్తూ ఏర్పాటు చేసిన ఈ శాఖల ద్వారా రాష్ట్రంలో చిన్న పరిశ్రమల ఏర్పాటు, ఎన్నారైల సహకారంతో యువతకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి, డ్వాక్రా గ్రూప్ మహిళల పారిశ్రామిక ఎదుగుదలకు ఒక రోడ్ మ్యాప్ ను త్వరలోనే రూపొందించడం జరుగుతుంది అని మంత్రి తెలిపారు. ఇరవై ఆదర్శ మండలాలకు పది లక్షల రూపాయల చొప్పున నిధులు, ఎస్సీ, ఎస్టీ,ఎస్ హెచ్ జి లకు అందుబాటులో ఉన్న నిధులతో వడ్డీలేని రుణాలు మంజూరు చేస్తూ రెండు ఫైల్స్ పై బాధ్యతలు స్వీకరిస్తూ తొలి సంతకాలు చేశాను అని మంత్రి శ్రీనివాస్ తెలిపారు. ప్రిన్సిపల్ కార్యదర్శి శశి భూషణ్ కుమార్,పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్. యువరాజ్,సంబంధిత శాఖల అధికారులు,ఉద్యోగులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

## ఢిల్లీలో ఎండలు.. 20 మంది మృతి



న్యూఢిల్లీ, జూన్ 20 (సూర్య వాస్తవం) : ఢిల్లీ ప్రజలు కు ఓ వైపు నీటి కష్టాలు..మరోవైపు ఎండలతో అష్టకష్టాలు పడుతున్నారు. ఎండదెబ్బకు జనం పిట్టల్లా రాలిపోతున్నారు. 24 గంటల్లో 20 మంది ప్రాణాలు కోల్పోవడం పరిస్థితి తీవ్రతను అద్దం పడుతోంది. వాతావరణశాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. వడదెబ్బతో ఆస్పత్రులకు వచ్చే బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా ఆదేశాలు జారీ చేశారు. యూపీలో వడదెబ్బకు 81 మంది ప్రాణాలు కోల్పోయారు. వారం రోజులుగా అధిక ఉష్ణోగ్రతలు, వేడిగాలులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. 50 డిగ్రీల టెంపరేచర్ నమోదయ్యిందేమో అన్న ఫీలింగ్.. ఢిల్లీవాసుల్లో కలుగుతోంది. సగటున 46 డిగ్రీల టెంపరేచర్ రికార్డ్ అవుతున్నట్టు ఐఎండీ అధికారులు తెలిపారు. గత వారం రోజులుగా ఢిల్లీలో యావరేజ్గా టెంపరేచర్ 46 డిగ్రీలపైనే ఉంటుందని ఎఓఆ స్పష్టం చేసింది. భానుడి ప్రచండ వేడిమికి జనం పిట్టల్లా రాలిపోతున్నారు. ఎండ తీవ్రత తట్టుకోలేక 46 మందికిపైగా తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మరో 17 మంది వెంటిలేటర్పై చికిత్స పొందుతున్నారు. ఢిల్లీతో పాటు ఉత్తర భారతమంతా హీట్వేవ్ జనాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఢిల్లీ, యూపీ, హర్యానా, ఉత్తరాఖండ్, జార్ఖండ్తోపాటు పంజాబ్లో వేడిగాలుల తీవ్రత మరింత పెరిగింది. గత 24 గంటల్లో ఒక్క బిహార్లోనే 22మంది మృతి చెందారంటే పరిస్థితి ఏ విధంగా ఇట్టే అర్థమైపోతుంది. పెరిగిన ఉష్ణోగ్రతలతో మనుషులే కాదు..పక్షులు కూడా చనిపోతున్నాయి. ఢిల్లీ పరిసరాలతోపాటు హర్యానా, పంజాబ్, యూపీలో అనేక జంతువులు, పక్షులు ఎండ వేడిమి తట్టుకోలేక మృత్యువాత పడుతున్నాయి. ఉదయం 6 గంటల నుంచే ఢిల్లీలో ఎండత తీవ్రత కన్పిస్తోంది. ఇళ్ల నుంచి బయటకు రావడానికి జనం జంకుతున్నారు. ఢిల్లీలో ఇలాంటి ఎండలు ఎప్పుడు చూడలేదని స్థానికులు చెబుతున్నారు. ఎండల తీవ్రతను తట్టుకోవడానికి జనం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. ఢిల్లీతో పాటు యూపీలో రికార్డు స్థాయిలో టెంపరేచర్ నమోదవుతోంది. ప్రయాగ్రాజ్లో 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఎప్పుడూ చల్లగా ఉండే హిమాచల్ప్రదేశ్ కూడా ఎండ తీవ్రతకు అల్లాడిపోతున్నది. ఇక్కడ 44 డిగ్రీల టెంపరేచర్ నమోదవుతున్నది. సగటు ఉష్ణోగ్రత కంటే 6.7 డిగ్రీలు ఎక్కువ రికార్డ్ అవుతున్నట్టు ఐఎండీ అధికారులు తెలిపారు. జమ్మూకాశ్మీర్, కాంట్రాలోనూ ఎండలు దంచికొడ్తున్నాయి. ఇక్కడ 40.8 డిగ్రీల టెంపరేచర్ నమోదవుతున్నది.

# న్యాయంగా, ధర్మంగా చూస్తే మనం ఓడిపోలేదు: జగన్



విజయవాడ జూన్ 20 (సూర్య వాస్తవం) : వైసీపీ అధినేత జగన్ ఇవాళ పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. నేతలకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. అనేక పథకాలు ఇచ్చాం, ఇంటింటికీ సంక్షేమాన్ని అందించాం... అయినా ఓడిపోయాం... ప్రజలకు వివిధ రకాల లబ్ధి చేకూర్చిన తర్వాత వచ్చిన ఫలితాలు ఆశ్చర్యానికి గురిచేశాయి... ఈ ఫలితాలు శకుని మాయా పాచికలను గుర్తుకు తెచ్చాయి.... ఈ ఎన్నికల ఫలితాలు శకుని మాయా పాచికల మాదిరిగా ఉన్నాయి.. కానీ ఆధారాలు లేకుండా ఏం మాట్లాడగలం? అని జగన్ విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఓడిపోయామన్న భావనను మనసులోంచి తొలగించండి... న్యాయంగా, ధర్మంగా చూస్తే మనం ఓడిపోలేదు, ప్రతి ఇంట్లోనూ మనం చేసిన మంచి ఉంది, ప్రతి ఇంటికీ మనం ధైర్యంగా వెళ్లగలం అని జగన్ స్పష్టం చేశారు. 2019తో పోల్చితే ఈ ఎన్నికల్లో వైసీపీకి 10 శాతం ఓట్లు తగ్గాయని, ఆ 10 శాతం ప్రజలు కూడా త్వరలోనే చంద్రబాబు మోసాలను గుర్తిస్తారని అన్నారు. కాలం గడిచే కొద్దీ ప్రజల్లో వైసీపీపై అభిమానం వ్యక్తమవుతుందని, 2029 నాటికి ప్రజలే రెట్టించిన ఉత్సాహంతో మళ్లీ వైసీపీని అధికారంలోకి తెచ్చుకుంటారని జగన్ ధీమా వ్యక్తం చేశారు. "అసెంబ్లీలో మన బలం తక్కువ. కాబట్టి అసెంబ్లీలో మనం చేయగలిగింది కూడా పెద్దగా ఏమీ ఉండదు. అందుకే మనం ప్రజలకు చేరువ అవుదాం. నాకు వయసుతో పాటు సత్తువ కూడా ఉంది. ప్రజలకు దగ్గరయ్యేందుకు నేను మరింతగా పోరాడగలను. ప్రజాపోరాటాల్లో వైసీపీకి, ఈ జగన్ కు ఎవరూ సాటిరారు. చంద్రబాబు పాపాలు కూడా పండుతున్నాయి. ఇకపై ప్రజలకు మరింత దగ్గరయ్యే కార్యక్రమాలు చేద్దాం. రాబోయే రోజుల్లో నేను కార్యకర్తలకు భరోసా ఇచ్చేందుకు వస్తాను. నష్టపోయిన ప్రతి కార్యకర్తను కలిసి ధైర్యం నింపుతాను. గెలిచిన వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఓడిన ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కార్యకర్తల వద్దకు రాలేదనే మాట అనిపించుకోవద్దు. కార్యకర్తలే మన బలం. వారు కష్టాల్లోనూ మనతోనే ఉన్నారు. వైసీపీ జెండా పట్టుకున్న ప్రతి కార్యకర్తను మనం కాపాడుకోవాలి" అని జగన్ పిలుపునిచ్చారు. ఇక, రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక సంస్థల్లో మనకు బలం ఉంది... నాలుగేళ్ల వరకు అవిశ్వాసం పెట్టే అవకాశం లేదు. చట్టం మనకు మద్దతుగా నిలుస్తుంది... ఈ చట్టాన్ని మార్చాలనుకున్నా కోర్టులు అందుకు అంగీకరించవు... ఎవరూ భయపడాల్సిన పనిలేదు అని జగన్ వ్యాఖ్యానించారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, కార్పొరేటర్లు, కౌన్సిలర్లను ప్రలోభాలకు గురిచేసే కార్యక్రమాలు జోరుగా జరుగుతున్నాయి... రాజీనామాలు చేయాలని బెదిరిస్తున్నారు... ఇలాంటి వారికి అండగా నిలవాలి అని పిలుపునిచ్చారు. అంతేకాదు, మన కోసం నిలబడ్డ సోషల్ మీడియా కార్యకర్తలు, వాలంటీర్లకు భరోసా ఇవ్వాలి అని జగన్ స్పష్టం చేశారు.

# అసెంబ్లీకి దూరంగా జగన్

విజయవాడ జూన్ 20 (సూర్య వాస్తవం) : అసెంబ్లీకి హాజరయ్యే విషయంలో వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పార్టీ నేతలకు కొన్ని సంకేతాలు ఇచ్చారు. అసెంబ్లీలో ఏమీ చేయలేమని ప్రజలతో కలిసి పోరాటాలు చేయడమే మంచిదన్న అభిప్రాయాన్ని పార్టీ కార్యవర్గ సమావేశంలో వ్యాఖ్యానించారు. జగన్ ఓడిపోయాడు.. చనిపోలేదు అని ఒకరు అంటున్నారని.. చచ్చేదాకా కొట్టాలి అని ఇంకొకరు అంటున్నారని మండిపడ్డారు. ఇలాంటి కౌరవులు ఉండే సభకు మనం వెళ్లాల్సి ఉంటుందని... ఇలాంటి వ్యక్తుల మధ్య అసెంబ్లీలో మనం ఏదో చేయగలుగుతామనే నమ్మకం లేదని జగన్ స్పష్టం చేశారు. పాపాలు పండే కొద్దీ ప్రజలతో కలిసి, ప్రజలతో నిలబడి చేసే కార్యక్రమాలు రాబోయే రోజుల్లో ఊపందుకుంటున్నాయి. శిశుపాలుడి పాపాలు పండినట్టుగా ఇప్పటికే చంద్రబాబు పాపాలు పండుతూనే ఉన్నాయన్నారు. ప్రజల మధ్యకి గౌరవంగా వెళ్లగలుగుతామని.. కాలం గడుస్తున్న కొద్దీ మన పట్ల అభిమానం వ్యక్తమవుతుందని చెప్పుకొచ్చారు. మళ్లీ మనం రికార్డు మెజార్టీలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. మోసపోతున్నవారికి మనం అండగా నిలవాలి. మనకార్యకర్తలకు మనం తోడుగా ఉండాలి. ఎప్పుడూ చూడని విధంగా కార్యకర్తలమీద, సానుభూతి పరులమీద దాడులు చేస్తున్నారు. కొన్ని చోట్ల అవమానాలు, ఆస్తుల నష్టాలు చేస్తున్నారు. వీళ్లందరికీ కూడా భరోసా ఇవ్వాలని పార్టీ నేతల్ని కోరారు. అసెంబ్లీలో వైసీపీకి ప్రతిపక్ష హోదా కూడా రాకపోవడంతో అసెంబ్లీకి వెళ్లే విషయంలో జగన్ ఆలోచిస్తున్నారు. గత అసెంబ్లీలో వైసీపీ సభ్యులు టీడీపీ సభ్యుల్ని తీవ్రంగా అవమానించిన ఘటనలు చోటు చేసుకున్నాయి. కొన్ని సార్లు దాడుల ఘటనలు కూడా జరిగాయి. పార్టీ అధినేత చంద్రబాబును అవమానించంతో ఇది కౌరవ సభ అని ఆరోపించి.. మళ్లీ సీఎంగానే సభలో అడుగుపెడతానని సవాల్ చేసి వెళ్లారు. ఇప్పుడు సీఎంగానే ఆయన సభలో అడుగుపెట్టనున్నారు. అయితే జగన్ కు ప్రధాన ప్రతిపక్ష హోదా కూడా లేకుండా పోయింది. టీడీపీ సభ్యులు పదకొండు మంది మాత్రమే ఉన్న వైసీపీ ఎమ్మెల్యేలను పట్టించుకోరని జగన్ ను అవమానించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని భావిస్తున్నారు. అందుకే జగన్ అసెంబ్లీకి వెళ్లకుండా ప్రజల్లోనే ఉండి పోరాడాలని అనుకుంటున్నారు. ఓ ఏడాది తర్వాత ప్రజల్లోకి వెళ్తే సరిపోతుందని అనుకుంటున్నారు. అందుకే అసెంబ్లీలో ఈ సారి వైసీపీ ఎమ్మెల్యేల ప్రాతినిధ్యం ఉండే అవకాశం తక్కువగా ఉందని భావిస్తున్నారు.

# రిటైరనా ఉద్యోగంలోనే ఉన్న వారందరికీ షాక్ - తీసేస్తూ ఉత్తర్వులు జారీ

విజయవాడ జూన్ 20 (సూర్య వాస్తవం) : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రిటైరైన ఉద్యోగుల్ని ఇంటికి పంపాలని నిర్ణయించుకుంది. రిటైరైన ఉద్యోగుల్ని ప్రభుత్వం ప్రత్యేకంగా పంపేదేముందని అనిపించవచ్చు కానీ గత ప్రభుత్వంలో రాజకీయ పలుకుబడి ఉన్న ప్రతి ఒక్కరూ ఏదో విభాగంలో ఉద్యోగిగా చేరిపోయారు. వారంతా కొన్ని వేల మంది ఉంటరని అంచనా. డిపార్టుమెంట్ల వారీగా వారి సేవలు అవసరమో కాదో పట్టించుకోకుండా నియామకాలు జరిపారు. కొత్త ప్రభుత్వం ఇలాంటి అవకతవకలపై దృష్టి పెట్టింది. వెంటనే రిటైరైన ఉద్యోగులందర్నీ విధుల్లోంచి తప్పించాలని .. వారందరి వద్ద రాజీనామాలు తీసకుని నిబంధనల ప్రకారం ఆమోదించాలని చీఫ్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.వైసీపీ ముఖ్యనేతలకు చెందిన సన్నిహితులు రిటైరైనా.. ఏదో ఓ పోస్టింగ్ తెచ్చుకుని ప్రభుత్వంలోనే ఉన్నారు. వారంతా ఇప్పుడు కీలక విషయాల్ని బయటకు లీక్ చేస్తున్నారన్న అభిప్రాయంతో వారిని విధులకు దూరంగా పెడుతున్నారు. ఇప్పుడు అందర్నీ తొలగించాలని నిర్ణయించారు.ఒక వేళ ఎవరి సేవలు అయినా అవసరం అయితే ఆయా శాఖల ఉన్నతాధికారుల వద్ద నుంచి కొత్తగా ఆదేశాలు తెచ్చుకోవాలని సీఎస్ ఆదేశాలు జారీ చేశారు. గత ప్రభుత్వంలో అనేక కీలక శాఖల్లో రిటైర్డ్ ఉద్యోగుల హవానే నడిచించింది. నిబంధనల ప్రకారం రిటైర్మెంట్ సమయం పూర్తయిన తర్వాత కూడా ఆదేశాలు తెచ్చుకుని పోస్టుల్లో కొనసాగుతూ విచ్చలవిడిగా వ్యవహరించారన్న ఆరోపణలు ఉన్నాయి. అదే సమయంలో కొన్ని శాఖల్లో అవసరం లేకపోయినా నియామకలు జరిపారు. ఇప్పటికే వివిధ శాఖల్లో రాజకీయ అవసరాల కోసం నియమించుకున్న వారిని గుర్తించి వారి వద్ద రాజీనామా లేఖలు తీసుకుంటున్నారు. స్కిల్ కార్పొరేషన్, డిజిటల్ కార్పొరేషన్ పేరతో వందల మంది ఉద్యోగుల్ని నియమించుకుని వారితో చిన్న పని కూడా చేయించుకుండా పెద్ద ఎత్తున జీతాలు ఇచ్చారన్న ఆరోపణలు ఉన్నాయి. వారంతా వైసీపీ సోషల్ మీడియా కోసం పని చేశారని ఇప్పటికే ప్రాథమికంగా గుర్తించారు. ఇలాంటి వారిపై కేసులు పెట్టేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. రిటైరైన ఉద్యోగుల్లోనూ ఇలాంటి వారు ఉంటే .. ప్రభుత్వ వర్గాలు విచారణ జరపనున్నాయి. ప్రభుత్వ విభాగాల్లో పని చేస్తూ.. పార్టీ కోసం పని చేసిన వారి జాబితాను అధికారులు సిద్ధం చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో వేల మందికి లక్షల్లో జీతాలిచ్చి.. వారిని వైసీపీ కోసం పని చేయించుకున్నారని గుర్తించింది సర్కార్. అంతేకాకుండా ఐదేళ్లు పాటు ఆఫీసుకు రాకుండానే చాలా మందికి జీతాలు కూడా చెల్లించినట్లు ప్రభుత్వం గుర్తించింది. ఉద్యోగుల పేరుతో అడ్డగోలు నియామకాలు జరిగాయని తేలింది. దీంతో వారి అటెండెన్స్ వివరాలను అధికారులు సేకరిస్తున్నారు. ఆయా ఉద్యోగుల లిస్ట్ కూడా సిద్ధం చేశారు. అర్హత లేకున్నా కొందరికి తప్పుడు రికార్డులతో నియామకాలు జరిపారని బయటపడింది. నియామక పత్రాలు, అర్హత డాక్యుమెంట్ల పరిశీలనపై దర్యాప్తు చేస్తుంది ప్రభుత్వం.ఇలా పలు శాఖల్లో కొంతమంది ఉద్యోగులు లక్షల్లో జీతాలు తీసుకున్నట్లు గుర్తించారు. ప్రాథమిక దర్యాప్తులో 400 కోట్ల మేర దుర్వినియోగం జరిగిందని గుర్తించారు. దీనికి సంబంధించిన సమాచారం ఓ కొలిక్కి వచ్చాక కేసు నమోదు చేసేలా ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు తెలిసింది.వైసీపీ ప్రభుత్వ హయాంలో అన్ని విభాగాల్లోని ఔట్ సోర్సింగ్ ద్వారా నియమితులైన వారే పెత్తనం చేశారన్న విమర్శలు ఉన్నాయి. కొత్త ప్రభుత్వం అలాంటి వారందర్నీ తొలగించేందుకు ప్రయత్నిస్తోంది.

# ఆలయాల పవిత్రతను కాపాడేందుకు సమష్టి కృషి

## -- రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : ధర్మో రక్షతి రక్షితః.. ధర్మాన్ని మనం కాపాడితే ధర్మం మనల్ని కాపాడుతుందనే గొప్ప మాటల్ని నమ్ముతూ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించడం ఆనందంగా ఉందని.. గౌరవ ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా ఆలయాల పవిత్రతను కాపాడేందుకు, ఆలయాల ప్రతి సెంటు భూమినీ పరిరక్షించేందుక సమష్టిగా కృషిచేస్తామని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు.విజయవాడ గ్రామీణం, గొల్లపూడిలోని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనరేట్‌లో గురువారం ఉదయం వేద పండితుల ఆశీర్వచనాల మధ్య రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పదవీ బాధ్యతలు స్వీకరించారు. ధూప దీప నైవేద్య పథకం కింద అర్చకులకు ఇచ్చే మొత్తాన్ని రూ. 5 వేల నుంచి రూ. 10 వేలకు పెంచి, శ్రేయోనిధి నుంచి అందించే దస్త్రంతో పాటు ఆలయాల పవిత్రతను, ఔన్నత్యాన్ని కాపాడేలా ఆలయ పునర్నిర్మాణ పనుల పర్యవేక్షణ, అనుమతులకు సీనియర్ అధికారులతో కమిటీ ఏర్పాటుకు సంబంధించిన దస్త్రంపైనా మంత్రి సంతకాలు చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ గౌరవ ముఖ్యమంత్రి ఆశీస్సులతో దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం చాలా సంతోషంగా ఉందని.. ఈ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి, పాలక వర్గాల నుంచి వచ్చిన వారికి, శ్రేయోభిలాషులకు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. మ్యానిఫెస్టో, కూటమి ప్రణాళిక లోని అంశాలను ప్రాధాన్యంగా శాఖ అభివృద్ధికి కృషిచేయనున్నట్లు తెలిపారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన జీయర్ స్వామి వారి సలహాలు తీసుకోవడం జరిగిందని.. ఇదే విధంగా దేవుని ఆశీస్సులు, ప్రధాన పీఠాధిపతులు, మఠాధిపతుల ఆశీస్సులతో ఈ శాఖ పూర్తిస్థాయిలో పనిచేస్తుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో దాదాపు 26 వేలకు పైగా ఆలయాలున్నాయని.. ఆలయాల ఆస్తులు, ఆదాయాల నిర్వహణలో లోపాలను సరిదిద్ది ప్రక్షాళన చేయనున్నామని తెలిపారు. ఆలయాల పవిత్రతను, హిందూ ధర్మాన్ని కాపాడుతూ అందరం కలిసి పనిచేస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో తిరుమల నుంచి ప్రక్షాళన ప్రారంభమైందని పేర్కొన్నారు. పాలక వర్గాల ఏర్పాటుకు కృషిచేయనున్నట్లు తెలిపారు. సచివాలయంలో పూర్తిస్థాయి కార్యాలయం పనులు సాగుతున్నాయని.. జులై 3 తర్వాత ఇది అందుబాటులోకి వస్తుందని.. అందువల్లే కమిషనరేట్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్.సత్యనారాయణ, అడిషనల్ కమిషనర్-1 టి.చంద్రకుమార్, అడిషనల్ కమిషనర్-2 కె.రామచంద్ర మోహన్‌లతో పాటు ఉన్నతాధికారులు ఎం.రత్నరాజు, చంద్రశేఖర్ ఆజాద్, ఆర్‌జేసీలు సుబ్బారావు, మూర్తి, విజయవాడ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈవో కేఎస్ రామరావు, వివిధ ఆలయాల ఈవోలు తదితరులు పాల్గొన్నారు.

Truth of News సూర్య http://www.suryavastavam.com వాస్తవం

# అమరావతి
## గుంటూరు, ఉమ్మడి కృష్ణా

# ఇక నుంచి ముద్రగడ పద్మనాభరెడ్డి

కాకినాడ, జూన్ 20 (సూర్య వాస్తవం) : రాజకీయాల్లో సవాళ్లు విసురుకోవడం కామన్. కానీ వాటిపై నిలబడటం మాత్రం చాలా అరుదు. ఎన్నికల్లో సమయాల్లో.. అప్పుడున్న వాడి వేడిలో సవాళ్లు విసురుకోవడం.. ఆ తర్వాత పలు కారణాలు చెప్పి తప్పించుకోవడం పరిపాటి. కానీ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు, వైసీపీ నేత ముద్రగడ పద్మనాభం మాత్రం అందుకు మినహాయింపు అనే చెప్పాలి. గత ఎన్నికల ప్రచార సమయంలో జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తీవ్రంగా విరుచుకుపడ్డారు ముద్రగడ. పవన్‌ను పిఠాపురంలో ఓడిస్తానని ఛాలెంజ్ చేశారు. ఒకవేళ.. అలా జరక్కపోతే.. తన పేరును ముద్రగడ పద్మనాభరెడ్డిగా మార్చుకుంటానని శపథం చేశారు. అయితే ఎన్నికల్లో పవన్ పిఠాపురం నుంచి బంపర్ మెజార్టీతో గెలుపొందారు. సవాల్ ఓడిపోవడంతో మాటకు కట్టుబడి పేరు మార్చుకున్నారు ముద్రగడ.జూన్ 4న ఎన్నికల ఫలితాలు వచ్చాయి. 5వ తేదీన ముద్రగడ మీడియా ముందుకు వచ్చారు. తాను సవాల్ చేసి ఓడిపోయానని.. చెప్పినట్టే పేరు మార్చుకుంటాను అన్నారు ముద్రగడ పద్మనాభం. అన్నమాట ప్రకారం తన పేరు పద్మనాభ రెడ్డిగా మార్చమని గెజిట్ పబ్లికేషన్ కోసం అంతా రెడీ చేసి డాక్యుమెంట్లు పంపించారు. ఇది ఇప్పుడు అధికారికంగా రాజ అయ్యి గెజిట్ వచ్చింది. సో.. ఇకపై ఆయన పేరు అధికారికంగా ముద్రగడ పద్మనాభరెడ్డి అయింది. ఇక తనను ఉప్మా పద్మనాభం అని పదే, పదే ట్రోల్ చేయడంపై ఆయన సీరియస్ అయిన సంగతి తెలిసిందే. ఇంటికి వచ్చినవారికి టిఫిన్ పెట్టి.. కాఫీ ఇవ్వడం తప్పు కాదని.. ఆ విధానం తమ తాత, తండ్రి కాలం నుంచి పాటిస్తున్నట్లు తెలిపిన విషయం తెలిసిందే.

# ఆడుదాం ఆంధ్రాలో ఒక్క రూపాయి అవినీతి జరగలేదు: రోజా

అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంపై టీడీపీ బురద జల్లుతోందని మాజీమంత్రి రోజా మండిపడ్డారు. తాడేపల్లిలో ఆమె మాట్లాడుతూ. ఆడుదాం ఆంధ్రా ఖర్చు రూ.100 కోట్లు అయితే, స్కామ్ జరిగింది రూ.100 కోట్లు అని టీడీపీ నేతలు చెబుతున్నారు. స్కామ్ ఇలా కూడా అవుతుందా.? క్రీడాకారులకు ఇచ్చిన నగదు బహుమతులు గుర్తు లేవా.? నేను, సిద్దార్థ్ అవినీతి చేశామనడం హాస్యాస్పదమే అవుతుంది అని అన్నారు.

# టార్గెట్ చేసినా భయపడేదే లేదు

అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : ఎవరిని టార్గెట్ చేసినా భయపడేది లేదన్నారు మాజీ మంత్రి కొడాలి నాని.చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయరన్నారు. రుషికొండ లోని భవనలు జగన్ నివాశాలు అని తప్పుడు ప్రచారం చేస్తున్నారని. ముష్టి ఫర్నిచర్ కోసం ఏంటి రాద్ధాంతం అంటూ మండిపడ్డారు.

# ఎపి అంటేనే పోలవరం..అమరావతి

మొదటి పేజీ తరువాయి

చూశాం. అమరావతి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాదు. కేంద్ర నిధులతో పోలవరం కట్టి, ఇక్కడి నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే సాగునీటి రంగానికి ఎలాంటి ఇబ్బంది ఉండదని అన్నారు. పోలవరం సందర్శించాక చాలా బాధేస్తోంది. ప్రజావేదికను కూల్చి జగన్ పాలన ప్రారంభించారు. పవిత్ర జలాలు, మట్టి తీసుకొచ్చి ప్రధాని శంకుస్థాపన చేసిన ప్రాంతం కాబట్టి ఆ మట్టే మనల్ని కాపాడింది. పవిత్రమట్టి చూసిన తర్వాత అదే అనిపించింది. కొన్ని అల్లరిమూకలు ఇక్కడ ఏర్పాటు చేసిన నమూనాలను కూడా ధ్వంసం చేశాయి. అమరావతి రైతులు వాటిని కాపాడుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేశారు. పైపులు, రోడ్డు, మట్టిని దొంగతనం చేస్తున్నా వైకాపా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కడ కట్టిన బిల్డింగులు అలాగే ఉన్నాయి. ఐకానిక్ కట్టడాలన్నీ నిలిచిపోయాయి. ఎలాంటి మార్పు చేయలేదు. పూర్తి కావాల్సిన ఎన్నో పనులు నిలిపివేశారు. ఐఏఎస్, ఐపీఎస్ భవనాలు, అసెంబ్లీ బిల్డింగ్ ఉండాల్సిన చోట తుమ్మచెట్లు మొలిచాయి. రాజధాని పూర్తయి ఉంటే (చిత్రాన్ని చూపించారు) ఈ పాటికి ఇలా ఉండేది. కేంద్రం ఇచ్చిన ప్రోత్సాహంతో రాష్ట్రంలోని ప్రాంతాల్లో 11 కేంద్రీయ విద్యాసంస్థలు ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాల అభివృద్ధి కోసం ఆనాడే స్పష్టమైన విధానం ప్రకటించామని అన్నారు. శివరామకృష్ణ కమిటీ చెప్పినట్లుగా సెంట్రల్‌లో అమరావతిని ఏర్పాటు చేశాం. అమరావతి, పోలవరం మాకేం సంబంధం అనుకోవద్దు. తెలుగుజాతి గర్వంగా తలెత్తుకునేలా రాజధాని నిర్మాణం ఉండాలన్నదే తమ సంకల్పమని అన్నారు. కర్నూలును ఆధునిక నగరంగా తయారు చేయాలి. 70-80 దేశాల్లో తెలుగు ప్రజలు అమరావతిని నాశనం చేయడంపై నిరసన తెలిపారు. రౌడీయిజం రాజకీయాల్లో లేకుండా చేస్తాం. అలాంటి వారిని ఉక్కుపాదంతో అణచివేస్తాం. రుషులు తపస్సులు చేసిన ప్రాంతం రుషికొండను నాశనం చేశారు. ఖజానా మొత్తం ఖాళీ అయ్యింది. లెక్కలు చూపించి.. చూపించకుండా ఎన్నో చోట్ల అప్పులు తీసుకొచ్చారు. హిరోషిమా, నాగసాకిని స్ఫూర్తిగా తీసుకొని ప్రజావేదికను జగన్ విధ్వంసానికి గుర్తుగా అలాగే ఉంచుతాం.గత సీఎంలు చేతనైతే అభివృద్ధి చేశారు. లేకుంటే ఊరుకున్నారు. జగన్ అలా చేయలేదని చంద్రబాబు తీవ్ర స్థాయిలో గత వైకాపా ప్రభుత్వంపై మండిపడ్డారు.

# గ్రామాల్లో పకడ్బందీగా సోషల్ ఆడిట్ చేపట్టాలి

సమీక్ష సమావేశం సాగింది. ఉపాధి హామీ పథకం సోషల్ ఆడిట్ జరిగే తీరును, నిధుల దుర్వినియోగం జరిగితే గుర్తించే పద్ధతిని అధికారులు పవన్ కళ్యాణ్‌కి వివరించారు. సోషల్ ఆడిట్ సమావేశాలు గ్రామాల్లో ఎన్ని నిర్వహించారు, అందుకు సంబందించిన వివరాలను తెలియ చేశారు. క్షేత్రస్థాయిలో ఉపాధి మేట్లు పరిధిలో జరిగిన పనులు, వాటి వివరాలు, ఉపాధి హామీ పనుల పురోగతి, నిధులు ఏ మేరకు సద్వినియోగం అయ్యాయి, దుర్వినియోగానికి సంబంధించిన కేసులను వివరించారు. ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ఉపాధి హామీ పథకంలో నిధులను సద్వినియోగం చేసుకొంటేనే సత్ఫలితాలు వస్తాయని, ఈ విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలని స్పష్టం చేశారు. ఉపాధి హామీ పథకాన్ని మరింత విస్తృతంగా గ్రామీణ అభివృద్ధి కోసం ఎలా వినియోగించుకోవచ్చు అనే అంశంపై చర్చించారు. సోషల్ ఆడిట్ పక్కాగా జరగాలని, గ్రామాల్లో సోషల్ ఆడిట్ సభలు ప్రోటోకాల్ ను అనుసరించి ఓ పద్దతి ప్రకారం నిర్వహించాలని చెప్పారు. అలాగే ఉపాధి హామీ నిధులు ఏమాత్రం దుర్వినియోగం కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షణ పక్కగా ఉండాలని ఆదేశించారు.

# కలెక్టర్ కు స్వాగతం పలికిన జడ్పీ చైర్ పర్సన్



జగిత్యాల, జూన్ 20 (సూర్య వాస్తవం) : జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా నూతన కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రసాద్‌కి జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత -సురేష్ స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలిపారు.. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.రాష్ట్రంలో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపే విధంగా అభివృద్ధికి సహకరించాలని కోరారు. వారి వెంట జెడ్పీ సీఈఓ రఘువరణ్, నాయకులు దావ సురేష్ ఉన్నారు.

# నేడు మంత్రివర్గ సమావేశం ప్రధాన ఎజెండా ఇదే..

హైదరాబాద్ జూన్ 20 (సూర్య వాస్తవం) : నేడు మంత్రివర్గ సమావేశం ప్రధాన ఎజెండా ఇదే రైతు రుణమాఫీకి అర్హత నిర్ధారణే ప్రధాన ఎజెండాగా సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన నేడు శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. ఆగస్టు 15లోగా రైతు పంట రుణాలను మాఫీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ఇదే అంశంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. రుణమాఫీకి సుమారు రూ.30 వేల కోట్లు అవసరమని ఆర్థిక శాఖ ప్రతిపాదించడంతో, అందుకు అవసరమైన నిధుల సేకరణ, విధి విధానాల రూపకల్పనపై కీలక నిర్ణయాలు తీసుకోనుంది.

# కొలిమిగుండ్లలో రెవెన్యూ దినోత్సవం

## పాల్గొన్న తహసిల్దార్ సునీత బాయి



కొలిమిగుండ్ల,జూన్ 20 (సూర్య వాస్తవం) : కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ దినోత్సవాన్ని తాహసిల్దారు సునీత భాయి, వీఆర్వోలు రాజకీయ నాయకులు కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ సునీత బాయి మాట్లాడుతూ రెవెన్యూ దినోత్సవాన్ని జరుపుకోవడం ఎంతో శుభ పరిణామం అని ఏ సమస్య పరిష్కారం కావాలన్నా రెవెన్యూ తోనే సాధ్యమని ఆమె అన్నారు. అనంతరం తహసిల్దార్ సునీత బాయిని, మహిళ వీఆర్వోలు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు, ప్రసాద్ రెడ్డి, నారాయణరెడ్డి, ఏఎస్ఓ భాస్కర్ రెడ్డి,కాయల రామ్మోహన్, రామసుబ్బయ్య, సుబ్బరాయుడు, గూడుబాయి, టిడిపి నాయకులు కోటపాడు శివరామిరెడ్డి, చిన్నపరెడ్డి, నరసింహులు, సీతారామయ్య, నరేంద్ర, బత్తూరి శీను, తదితరులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు



హైదరాబాద్ జూన్ 20 (సూర్య వాస్తవం) : విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గురువారం కీలక వ్యాఖ్యలు చేశారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఫైల్ పెండింగ్‌లో ఉందని తెలిపారు. ప్రైవేటీకరణ ఇప్పట్లో జరగదని..ప్రజలు, కార్మికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ని కొనుగోలు చేసేంత పెద్ద సంస్థలు ప్రస్తుతం కనిపించడం లేదని, సంస్థకు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారు.అతి త్వరలో రూ.3 వేల కోట్లు మంజూరు చేసే అవకాశం ఉందని తెలిపారు.

# మహిపాల్ రెడ్డి ఇంట్లో ఈడీ సోదాలు

హైదరాబాద్, జూన్ 20 (సూర్య వాస్తవం) : బీఆర్ఎస్ నేత, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఇంట్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సోదాలు నిర్వహించింది. గురువారం ఉదయం 5 గంటల నుంచి పటాన్ చెరులోని ఆయన నివాసంలో ఈడీ అధికారులు సోదాలు చేస్తున్నారు. ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డి నివాసంలోనూ తనిఖీలు నిర్వహిస్తున్నారు. పటాన్ చెరులోని 3 ప్రాంతాలతో పాటు నిజాంపేటలోని మహిపాల్ రెడ్డి బంధువుల నివాసాల్లోనూ సోదాలు చేస్తున్నారు. గతంలో లగ్దారం గనుల వ్యవహారంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ వ్యవహారంలో మహిపాల్ రెడ్డితో పాటు ఆయన సోదరుడు మధుసూదన్ రెడ్డిపైనా కేసు నమోదైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఈడీ అధికారులు సోదాలు చేపట్టినట్లు తెలుస్తోంది. బినామీ పేర్లతో మైనింగ్ వ్యాపారాలు చేస్తున్నట్లు గుర్తించారు. రియల్ ఎస్టేట్స్ వ్యాపారంలో బినామీ పేర్లతో పెట్టుబడి పెట్టినట్లు ఈడీ అధికారులు పేర్కొంటున్నారు.

# నాటి కడప ఎస్పీ.. నేటి పోలీస్ బాస్..



కడప బ్యూరో సూర్య వాస్తవం : నాటి కడప ఎస్పీ.. నేటి పోలీస్ బాస్ గా ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర నూతన డీజీపీగా సీహెచ్ ద్వారకా తిరుమలరావు నియమించింది. ప్రస్తుతం ఏపీఎస్ఆర్టీసీ ఎండీగా ఉన్న తిరుమలరావును కో- ఆర్డినేషన్ విభాగం డీజీపీగా నియమించారు. హెచ్ఓపీఎఫ్ (పోలీసు దళాల అధిపతి)గా ప్రభుత్వం పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. ఈ మేరకు బుధవారం రాత్రి సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ జారీచేశారు. ద్వారకా తిరుమలరావు 1989 బ్యాచ్ ఐపీఎస్ అధికారికాగా ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఐపీఎస్ అధికారుల సీనియార్టీ లిస్ట్‌లో టాప్‌లో ఉన్నారు.ద్వారకా తిరుమలరావు గుంటూరు వాసి కాగా దేవాపురంలో సామాన్య కుటుంబంలో జన్మించారు. తండ్రి ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విభాగంలో అధికారి కాగా ఆయనకు తిరుమలరావు సహా ఇద్దరు కుమారులు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. తిరుమలరావు ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించారు. కృష్ణ నగర్‌లోని మున్సిపల్ స్కూల్లో ఐదో తరగతి వరకు చదువుకున్నారు. ఆ తర్వాత గుంటూరు లక్ష్మీపురంలోని పాటిబండ్ల సీతారామయ్య హైస్కూల్‌లో పదో తరగతి వరకు చదివారు. సెంట్రల్ యూనివర్సిటీలో మేథ్స్‌లో గోల్డ్‌మెడల్ అందుకున్నారు. తిరుమలరావు కొంతకాలం గుంటూరు టీజేపీస్ కళాశాలలో మేథమేటిక్స్ లెక్చరర్‌గా పని చేశారు. తిరుమలరావు 1989లో ఆయన ఐపీఎస్‌రకు ఎంపికయ్యారు. ఆయన భార్య వైద్య విభాగంలో ప్రొఫెసర్ కాగా వారికి ఇద్దరు కుమార్తెలు.ఉమ్మడి రాష్ట్రంలో తొలుత ద్వారకా తిరుమలరావు కర్నూలు ఏఎస్పీగా అలాగే కామారెడ్డి, ధర్మవరం ఏఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా ఆపరేషన్స్ విభాగం అదనపు ఎస్పీగా అనంతపురం, కడప, మెదక్ జిల్లాలకు పూర్తిస్థాయి ఎస్పీగా ఆయన విధులు నిర్వర్తించారు. అనంతపురం, హైదరాబాద్ రేంజ్‌లతో పాటు ఎస్ఐబీలో డీఐజీగా బాధ్యతలు తీసుకున్నారు. తిరుమలరావు చెన్నై సీబీఐలో కూడా విధులు నిర్వహించారు. ఆక్టోపస్, కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ విభాగాల్లో ఐజీగా కీలకమైన బాధ్యతల్లో కూడా పనిచేశారు. ఉమ్మడి రాష్ట్రంలో సైబరాబాద్ పోలీసు కమిషనర్‌గా రాష్ట్ర విభజన తర్వాత విజయవాడ నగర పోలీసు కమిషనర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత 2021 జూన్ నుంచి ఆర్టీసీ ఎండీగా ఉన్నారు. ఇప్పుడు సీనియార్టీ ప్రకారం డీజీపీగా నియమితులయ్యారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో అప్పటి డీజీపీ కేవీ రాజేంద్రనాథ్‌రెడ్డిని ఎన్నికల సంఘం తొలగించిన సంగతి తెలిసిందే. ఆయన స్థానంలో హరీశ్‌కుమార్ గుప్తాను నియమించింది. ఆయన్నే డీజీపీగా కొనసాగించాలని కూటమి ప్రభుత్వం భావించింది. కానీ అనూహ్యంగా ఆయన స్థానంలో ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. అయితే కొన్ని అనివార్య కారణాలతోనే హరీష్‌కుమార్ గుప్తాను మార్చినట్లు తెలుస్తోంది. ఆయన నెలన్నర పాటూ డీజీపీగా కొనసాగారు. ద్వారకా తిరుమలరావు డీజీపీగా ఒకటి, రెండు రోజుల్లో బాధ్యతలు స్వీకరించే అవకాశం ఉంది.

# కుమార్తె పై అత్యాచారం

హైదరాబాద్, జూన్ 20 (సూర్య వాస్తవం) : కంటికి రెప్పలా కాపాడాల్సిన తండ్రే కాలయముడయ్యాడు. పాడుపని చేయాలని బలవంతం చేశాడు. ఒప్పుకోని ఆ చిన్నారి పదిమందికి చెప్పి పరువు తీస్తుందని హతమార్చాడు. హైదరాబాద్‌లో జరిగిన ఈ దుర్ఘటన పరిస్థితులు ఎంతలా దిగజారాయో చెబుతోంది.మహబూబ్‌నగర్ జిల్లా మరిపెడ మండలానికి బానోతు నరేష్ ఫ్యామిలీ బతుకుదెరువు కోసం హైదరాబాద్ వచ్చింది. మియాపూర్‌లోని నడిగడ్డ తండాలో భార్య, 13 ఏళ్ల కుమార్తెతో కలిసి ఉంటున్నాడు నరేష్. ఫుడ్‌డెలవరీ బాయ్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తరచూ ఫోన్‌లో పోర్న్ వీడియోలు చూసే నరేష్‌కు 13 ఏళ్ల కుమార్తెపై పాడుబుద్ధి పుట్టింది.కొన్ని రోజులు నుంచి ఫోన్ డిస్‌ప్లే పని చేయడం లేదు. దీంతో అతనిలై లైంగిక కోరికలు ఎక్కువ అయ్యాయి. అందులోనూ మందుకు బాగా అలవాటు పడి ఉండటంతో అతని మైండ్ పూర్తిగా పిచ్చి ఆలోచనతో నిండిపోయింది. ఎప్పటి నుంచో కుమార్తెను వక్రబుద్ధితో చూసే నరేష్... ఈనెల 7న ఉదయం కట్టెల కోసం తీసుకెళ్లి బలత్కరించబోయాడు. తండ్రి చేసిన పాడుపనికి చిన్నారి ఆశ్చర్యపోయింది. తేరుకొని కేకలు వేసింది. అక్కడి బయటపడేందుకు పారిపోయింది. తన విస్వరూపం కుమార్తెకు తెలిసిపోయిందని... భార్యతోపాటు బంధువులందరికీ చెప్పేస్తుందని గ్రహించిన నరేష్ ఆమెను హతమార్చాడు. పారిపోతున్న కుమార్తెను గట్టిగా పట్టుకున్నాడు. ముఖంపై కొట్టాడు. తండ్రి కొట్టిన దెబ్బలకు మూర్ఛపోయిన చిన్నారిపై బండరాయితో బాది ప్రాణాలు తీశాడు. మృతదేహాన్ని చెట్ల పొదల్లో పడేసి ఏమీ తెలియనట్టు ఇంటికి వచ్చేశాడు. సాయంత్రానికి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి స్కూల్ వెళ్లాలని బలవంతం చేయడంతో తన కుమార్తె ఇంటి నుంచి వెళ్లిపోయిందని ఫిర్యాదు చేశారు. పోలీసులు ఆ దిశగానే కేసును దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు సాగుతుండగానే రోజూ వెళ్లి డెడ్‌బాడీని చూసి వచ్చేవాడు. ఇటు పోలీసు స్టేషన్‌కు వచ్చి తన కుమార్తె ఎక్కడుంది ఏం చేస్తున్నారు వెతకడం లేదంటూ పోలీసులపై ఫైర్ అయ్యేవాడు. ఇంతలో మియాపూర్ పరిధిలోని ఓ నిర్మానుష్య ప్రాంతంలో చిన్నారి డెడ్‌బాడీ ఒకటి ఉందని పోలీసులకు సమాచారం వచ్చింది. వెళ్లి చూస్తే అది నరేష్ కుమార్తెదే. కుటుంబ సభ్యులు కూడా గుర్తించారు. ఆ ప్రాంతంలో సీసీ టీవీఫుటేజ్ చెక్ చేస్తే నరేష్ అసలు స్వరూపం బయటపడింది. ఆ రోజు నరేష్ తన కుమార్తెతో బైక్‌పై వెళ్లి తర్వాత ఒక్కడే రావడాన్ని పోలీసులు గుర్తించారు. నరేష్‌పై అనుమానంతో పోలీసులు తమ స్టైల్‌లో విచారించారు. అంతే ఠక్కున నిజం వచ్చేసింది. తన కుమార్తెను తానే హత్య చేసినట్టు నరేష్ ఒప్పుకున్నాడు. ఆయన్ని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

# ప్యాలెస్ లీజుకు ఇవ్వండి

తిరుపతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : రుషికొండ ప్యాలెస్‌పై జరుగుతున్న ప్రచారం అంతా తప్పేనని మాజీ పర్యాటక మంత్రి రోజా అన్నారు. ఓ టీవీ చానల్‌తో మాట్లాడిన ఆమె రుషికొండపై కీలక వ్యాఖ్యలు చేశారు. రిషికొండలో పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా పర్యాటక శాఖ కట్టిన భవనాలు అవన్నారు. తామేమీ వర్షానికి కారిపోయే అసెంబ్లీ, సచివాలయం కట్టలేదని.. సెవెన్ స్టార్ రేంజ్‌లో పర్యాటక శాఖ భవనాలు నిర్మించామన్నారు. హైదరాబాద్‌లోని ఫలక్ నుమా ప్యాలెస్ అంత లగ్జరీగా నిర్మించామన్నారు. వేరే దేశాల నుంచి పర్యాటకులు వచ్చినప్పుడు అక్కడ ఉండొచ్చు.. లేదంటే ఎవరికైనా లీజుకు ఇచ్చుకోవచ్చన్నారు. కట్టింది ఖరీదైన భవనం కాబట్టి ఖరీదైన ఫర్నీచర్ ఉంటుందని చెప్పుకొచ్చారు. ఎన్నికల ఫలితాలపైనా రోజా అనుమానం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా బీజేపీకి నలభై శాతం ఓట్ల లోపే వచ్చాయని ఆయన ప్రధాని అయ్యారన్నారు. తెలంగాణలో రేవంత్ రెడ్డికి కూడా నలభైలశాతం ఓట్లే వచ్చాయని అయినా సీఎం అయ్యారన్నారు. కానీ ఏపీలో జగన్ కు నలభై శాతం ఓట్లు వచ్చినా పదకొండు సీట్లే వచ్చాయన్నారు. ఆంధ్రా పేరుతో వంద కోట్లు రూపాయలు దోచేశారని తనపై వస్తున్న ఆరోపణలపైనా స్పందించారు. ఆడుదాం ఆంధ్రా ఖర్చు రూ.100 కోట్లు అయితే స్కామ్ జరిగింది రూ.100 కోట్లు అని టీడీపీ నేతలు చెబుతున్నారని స్కామ్ ఇలా కూడా అవుతుందా అని ప్రశ్నించారు. క్రీడాకారులకు నగదు బహుమతులు ఇచ్చామన్నారు. అసలు ఆడుదాం ఆంధ్రా టెండర్లు తాను నిర్వహిస్తున్న క్రీడా శాఖ ద్వారా నిర్వహించలేదనన్నారు. తాను, సిద్దార్థ్ రెడ్డి అవినీతి చేశాం అనడం కరెక్ట్ కాదన్నారు. రాష్ట్రంలో ఎన్నికల ఫలితాల తర్వాత వైఎస్సార్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలుపై దాడులు చేస్తున్నారని రోజా ఆరోపించారు. ఇప్పటికైనా దాడులు ఆపి ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంపై టీడీపీ నేతలు దృష్టి పెట్టాలన్నారు. వచ్చే ఐదేళ్ల పాటు కష్టపడి మళ్లీ జగన్ మోహన్ రెడ్డిని సీఎం చేసుకుంటామని రోజా తెలిపారు. టూరిజం మంత్రిగా ఉన్న రోజా కనుసన్నల్లోనే రుషికొండ భవన నిర్మాణం జరిగింది. ఆ భవనంలో ఐదు వందల కోట్ల ఖర్చు చూపి భారీగా అవినీతి చేశారని.. రూపాయి వస్తువును వెయ్యి రూపాయలుగా చూపించి దోచేశారన్న ఆరోపణలు వస్తున్నాయి. కాంట్రాక్టర్ దగ్గర నుంచి రోజా బెంజ్ కారు పొందారని కూడా టీడీపీ నేతలు ఆరోపిస్తున్నారు. వీటన్నింటిపై విచారణ చేయిస్తామని.. అసెంబ్లీలో అన్ని విషయాలను బయట పెడతామనిచెబుతున్నారు.

## పాడైన మటన్‌తో బిర్యానీ.. అల్ఫా హోటల్‌కు లక్ష జరిమానా

హైదరాబాద్, జూన్ 20 (సూర్య వాస్తవం) : ఇటీవల నగరంలోని పలు హోటళ్లలో టాస్క్‌ఫోర్స్ అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. బుధవారం రాత్రి సికింద్రాబాద్ ఆల్ఫా హోటల్‌లోసోదాలు చేసిన అధికారులు.. నాసిరకం ఆహార పదార్థాలు వాడుతున్నట్లు గుర్తించారు. పాడైపోయిన మటన్‌తో బిర్యానీ వండుతున్నట్లు గమనించారు. ఫుడ్ ముందుగానే తయారుచేసి ఫ్రిడ్జ్‌లో పెట్టి కస్టమర్లు వచ్చిన వేళ దాన్ని అందిస్తున్నట్లు తెలుస్తోంది. ఆల్ఫా హోటల్‌లో తయారు చేసే బ్రెడ్‌తో పాటు ఐస్‌క్రీమ్ డేట్ బ్యాచ్ లేకుండా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. టీ ఫౌడర్ కూడా నాసిరకంగా ఉన్నట్లు గుర్తించారు. కిచెన్‌లో అపరిశుభ్రంగా దారుణ పరిస్థితులు ఉన్నట్లు వెలుగులోకి తెచ్చారు. ఈ క్రమంలో నిర్వాహకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు హోటల్‌పై కేసు నమోదు చేసి రూ.లక్ష జరిమానా విధించారు.

# రైలు బోగీల్లో మంటలు

హైదరాబాద్, జూన్ 20 (సూర్య వాస్తవం) : సికింద్రాబాద్ మెట్టుగూడ వద్ద రెండు రైలు బోగీల్లో మంటలు చెలరేగాయి. ఆలుగడ్డ బావి వద్ద ఆగి ఉన్న స్పేర్ కోచ్‌ల్లో ఒక్కసారిగా మంటలు రాగా చుట్టూ పొగలు అలుముకున్నాయి. దీంతో ఏం జరుగుతుందో అర్థం కాక స్థానికులు ఒక్కసారిగా భయాందోళనకు గురయ్యారు. నిలిచి ఉన్న బోగీల నుంచి మంటలు వస్తున్నట్లు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు, రైల్వే సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలు అదుపు చేశారు. వాషింగ్‌కు వెళ్లి ప్లాట్ ఫాంపైకి వస్తున్న అదనపు ఏసీ బోగీల్లో షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు వ్యాపించినట్లు గుర్తించారు. ప్రయాణికులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అధికారులు తెలిపారు. ఈ ఘటనపై దక్షిణ మధ్య రైల్వే జీఎం ఆరా తీశారు. అయితే, బోగీల్లో షార్ట్ సర్క్యూట్‌కు గల కారణాలేంటి అనే దానిపై విచారణ చేస్తున్నారు. బోగీలో మంటలు చెలరేగిన ముందు క్లీనింగ్ సిబ్బంది ఎవరు ఉన్నారనే దానిపై ఆరా తీస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# అమెరికాలో ఇద్దరు తెలుగు అమ్మాయిల దొంగతనం

హైదరాబాద్, జూన్ 20 (సూర్య వాస్తవం) : విలాసాలకు అలవాటు పడి దొంగతనాలకు పాల్పడుతోన్న తెలుగు విద్యార్థినులను అమెరికా పోలీసులు అరెస్టు చేశారు. నాలుగు నెలల్లో రెండోసారి ఇలాంటి ఉదంతం బయటపడటం ఆందోళన కల్గిస్తోంది.అమెరికాలో మరో ఇద్దరు తెలుగమ్మాయిలు దొంగతనం కేసులో అరెస్టయ్యారు. ఓ ఆంగ్ల పత్రిక కథనం ప్రకారం డల్లాస్ లోని మాసీ మాల్ లో చోరీకి పాల్పడిన ఇద్దరు భారతీయ విద్యార్థినులు కారం మానసరెడ్డి, పులియాల సింధూజా రెడ్డిలను పోలీసులు అరెస్టు చేశారు. వీరిలో కారం మానసరెడ్డి గతంలో సైతం పలు దొంగతనం కేసుల్లో అరెస్ట్ అయ్యి బెయిలు పొందినట్లు చెబుతున్నారు. అయినా దొంగతనాలు వీడకుండా ప్రస్తుతం మరో అమ్మాయితో కలిసి షాపింగ్ మాల్‌లో దొంగతనానికి ప్రయత్నించి దొరికిపోయింది. వీరిద్దరూ చదువుకునేందుకు అంటే స్టడీ వీసా మీద యూఎస్ వచ్చారు. గత నాలుగు నెలల్లో రెండోసారి తెలుగు విద్యార్థినుల ప్రమేయం ఉన్న ఘటన బయటపడటంతో విదేశాల్లో ఉన్న తెలుగు విద్యార్థుల ప్రవర్తనపై సందేహాలు కలిగేలా చేస్తోంది. విలాసాలకు అలవాటు పడి వారు ఇలాంటి వాటికి పాల్పడటం ఆందోళన కలిగిస్తోంది. మార్చి 19న వీళ్లలాగే అమెరికాలోని ఓ షాపింగ్ మాల్ లో వస్తువులు తీసుకొని బ్యాగుల్లో సర్దేసి కొన్ని వస్తువులకే బిల్లు కట్టి వెళ్లిపోదామని ప్రయత్నించిన భవ్య లింగనగుంట, యామిని వల్లలపూడి అనే ఇద్దరు తెలుగమ్మాయిలు పట్టుబడ్డారు. పోలీసులు వీరి చేతికి బేడీలు వేసి తీసుకెళ్తున్న క్రమంలో వీరిద్దరూ తమను విడిచి పెడితే తాము దొంగతనం చేసిన వస్తువులకు డబుల్ రేటు ఇస్తామని, మరోసారి తప్పు జరగదని పోలీసులతో మాట్లాడుతోన్న వీడియో ఒకటి అప్పట్లో వైరలైంది. ఇలా వరుస ఘటనలు బయటప డటంతో ఇండియాకు తిరిగి వెళ్లేటప్పుడు విలువైన, ఖరీదైన వస్తువులు తెచ్చి చూపించే అమెరికాలోని తెలుగు విద్యార్థులు అక్కడ ఎలాంటి నేరాలకు పాల్పడి వాటిని సంపాదిస్తున్నారోఅనే సందేహాలు తలెత్తుతున్నాయి.

# బుర్కా వేసుకొచ్చి సీసీటీవి ఫుటేజ్..

## బంగారం షాపు యజమానిపై కత్తితో దాడి చేసిన దుండగులు



మేడ్చల్ జూన్ 20 (సూర్య వాస్తవం) : మేడ్చల్ పట్టణంలోని జగదాంబ బంగారం షాపుకు ఇద్దరు దుండగులు బుర్కా వేసుకుని వచ్చి. కత్తితో షాపు యజమాని మెడ కిందపొడిచి బంగారం ఎత్తుకెళ్లారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దుండగుల కోసం గాలిస్తున్నారు.

# తెలంగాణ గుండెచప్పుడు జయశంకర్ సార్

## వర్ధంతి సందర్భంగా సిఎం రేవంత్ సంస్మరణ

మేడ్చల్ జూన్ 20 (సూర్య వాస్తవం) : తెలంగాణ సిద్ధాంత కర్త, జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి జూన్ 21సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆయనను స్మరించుకున్నారు. జీవితాంతం తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా బతికిన మహానుభావుడు జయశంకర్ అని సీఎం అన్నారు. సమైక్య పాలనలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని ఎలుగెత్తి చాటడంతో పాటు జనాన్ని జాగృతం చేయటంలో ఆయన కీలక పాత్ర పోషించారని, తుది శ్వాస వరకు తెలంగాణ కోసమే పరితపించారని గుర్తు చేసుకున్నారు. అందుకే తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. తన అనుభవాన్ని మొత్తం తెలంగాణకు ధారపోసి, రాష్ట్ర ఏర్పాటుకు ముందే అన్ని రంగాల్లో రాష్ట్రానికి ఉన్న ఉజ్వల భవిష్యత్తును వీక్షించిన స్వాప్నికుడు జయశంకర్ అని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# ఎస్పీగా డివి శ్రీనివాసరావు బాధ్యతలు

కుమ్రం భీం ఆసిఫాబాద్,జూన్20(ఆర్ఎన్ఎ): ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీగా డీవీ శ్రీనివాస్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కార్యాలయంలో పని చేసే ఉద్యోగులు, ఆయా పోలీసు స్టేషన్ల పరిధిలోని సీఐలు, ఎస్ఐలు ఎస్పీకి శుభాకాంక్షలు తెలిపారు. నేరాలను అరికట్టేందుకు కృషి చేస్తానని శ్రీనివాస్ రావు పేర్కొన్నారు. పీపుల్ ఫ్రెండ్లీ పోలిసింగ్ విధానాన్ని అవలంభిస్తామన్నారు. 2007 బ్యాచ్‌కు చెందిన డీవీ శ్రీనివాస్ రావు.. మొన్నటి వరకు సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసు డీసీపీగా పని చేశారు. గతంలో కరీంనగర్ డీఎస్పీ, మహబూబ్‌నగర్ అడిషనల్ ఎస్పీగా, నల్లగొండ జిల్లా విజిలెన్స్ ఎస్పీగా సేవలందించారు.

# ఉపాది హామీ పథకం రైతులకు అనుసంధానం!

## చరిత్రలో నిలిచిపోతాడు నాయకుడు పవన్



గుంతకల్లు, సూర్య వాస్తవం: జనసేన అధినేత పవన్ కళ్యాణ్.ఉప ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. అందులో మొదటి సంతకం కింద ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అనుసంధానం కింద తీసుకున్న ఎంతో అద్భుతమైన నిర్ణయమని మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా పాత్రికేయుల సమావేశం నిర్ణయం నిర్వహించారు. అనంతరం, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా మాట్లాడుతూ దేశ చరిత్రలోనే రైతాంగం పట్ల ఎంతో అద్భుతంగా దీన్ని భావిస్తున్నాం ఎన్నో సంవత్సరాలుగా జరగాలని మేము అందరం కూడా కోరుకున్నాం . అది నిన్నటి రోజు జరగడం చాలా సంతోషకర విషయం. ముఖ్యంగా ఇది ఎంత ప్రభావం చూపిస్తుంది అంటే ఒకప్పుడు ఉచిత విద్యుత్ ఎంత ప్రభావం చూపించిందో అంతకంటే ఎక్కువ దీని ప్రభావం ఉంటుందని చెప్పగలుగుతాం. ఎంతోమంది రైతాంగం చేయాలనుకున్న చదువుకున్న వాళ్లు కూడా రైతాంగం పని చేయాలనుకున్న కూలీల బాధలకు భయపడి రైతాంగానికి దూరంగా ఉండి, పంట పండించే కార్యక్రమానికి దూరంగా ఉన్నారు. కానీ, ఉపాధి హామీ పథకం రైతాంగానికి అనుసంధానం చేయడం వల్ల రైతుకు ఉన్న ఏకైక సమస్య కూలీల సమస్య ఇవాళ తీరునుంది. ప్రజల పక్షాన మా గుంతకల్ నియోజవర్గ ప్రజలు పక్షాన ప్రత్యేక అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నాము. అంతేకాకుండా గత ఐదు సంవత్సరాలుగా రైతులకు రైతులకు ఎటువంటి పరికరాలు వచ్చింది లేదు ఒక ఇన్పుట్ సబ్సిడీ వచ్చింది లేదు వీటన్నిటి కూడా తిరిగి మళ్లీ ప్రవేశపెడతారని ప్రభుత్వానికి విన్నవించుకుంటున్నాము. అంతేకాకుండా గతంలో 16 వేల రూపాయలు కడితే ఒక విద్యుత్ మోటార్ కనెక్షన్ రైతులకు వచ్చేది కానీ ఇవాళ రైతు మీద దాదాపుగా 3 లక్షల రూపాయలు భారం పడుతున్న సందర్భం ఇది ఇది కూడా రైతులకు భారం లేకుండా సరి చేయాలని వానికి వినియోగించుకుంటున్నారు. ఇక్కడున్న ప్రస్తుతం ఎమ్మెల్యే కి అభినందిస్తున్నాను. గెలిచి రావడం ఇంకో విన్నపం ఏమిటంటే గుత్తి ప్రజలకు త్రాగు నీరు చాలా ఇబ్బంది కరంగా ఉంది గత కాంగ్రెస్ ప్రభుత్వం లోనే గుర్తు చెరువుకి నీటి కేటాయించడం జరిగింది. అయితే గత వైఎస్ఆర్ ప్రభుత్వం గుత్తి చెరువులో గృహాలు కోసం స్థలాల్లో కేటాయించారు. కాబట్టి అక్కడ ప్రస్తుతం సాగు చేయలేక పోతున్నారు. మరియు గుత్తి చెరువు ని తాగునీటి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ కింద మార్చి అక్కడ మురికి నీరు ని పక్కదారి పట్టి రావడానికి మంచినీటి కొరకు వాడుకుంటే గుత్తి ప్రజలకి తాగునీటి సమస్య తీరుతుందని నేను భావిస్తున్నాను ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మధుసూదన గుప్తా అనుచరులు తదితరులు పాల్గొన్నారు.

# హిమబిందువులు పుస్తకము రచయితముద్దరంగప్పకు ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ విద్యా ప్రదాత సేవా పురస్కారం



అమలాపురం, సూర్యావాస్తవం: అమరాపురం మండలం కే. శివరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హిమబిందువులు పుస్తకావిష్కరణ కార్యక్రమం శ్రీ సత్యసాయి జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనాథ్ అధ్యక్షతన జరిగింది. అనంత జిరసం ప్రధాన కార్యదర్శి అక్షరమాలి సురేష్,డా.శివన్న, య.ఇ.ఓ.రంగప్ప ,యస్.శ్రీనివాసమూర్తి,కేశవ మూర్తి తదితరులు పాల్గొన్నారు. "హిమబిందువులు" ఆవిష్కరణ అనంతరం హిమబిందువులు"పుస్తక రచయిత కవిరచయితముద్దరంగప్ప కి హిమబిందువు పుస్తకానికి సత్యసాయి జిల్లా రచయితల సంఘం జాబిలి చాంద్ బాషా -ఆధ్వర్యంలో అఖిల భారత షహీద్ టిప్పూ సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూక్ ఖాన్ అధ్యక్షతన ఫ్రీడమ్ ఫైటర్ షహీద్ టిప్పు సుల్తాన్ విద్యా ప్రదాత సేవా పురస్కారం అందజేశారు. ఉమర్ ఫారూక్ ఖాన్ మాట్లాడుతూ హిమబిందువులు పుస్తకం రాయల పెద్ద బాల శిక్షలా, విజ్ఞానం వినయం, విధేయత. విశ్వం, పరిచయం చేసేలా ఉందని, ఇలాంటి పుస్తకాలను విద్యార్థులకు ఉప వాచకంలా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# రెచ్చగొట్టే.వ్యాఖ్యలు చేస్తారు జాగ్రత్త .. అధైర్య పడకండి అండగా ఉంటా



గుంతకల్లు ప్రతినిధి సూర్య న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు వై వెంకట్రామిరెడ్డి పామిడి పట్టణంలో ఉన్నటువంటి. అనిమి రెడ్డి ఫ్యాక్టరీ నందు కార్యకర్తలు సమావేశం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి గెలుపు ఓటములు అన్ని తట్టుకునే ప్రజక్షేత్రంలో ఉన్నాము ఈ మధ్యకాలంలో కొంతమంది మన కార్యకర్తలను మన అభిమానులు రెచ్చగొట్టి వ్యాకలు చేసి ఎలాగని ఇబ్బందులు పెట్టాలని చూస్తున్నారు అలాంటివి పట్టించుకోకుండా ప్రశాంతంగా జీవనం చేయండి ఎందుకంటే. ఎవరు.ఏమనుకున్నా ఒక కార్యకర్తకు అండగా ఉంటాను మీరు ఎవరు అధైర్య పడకండి రాష్ట్ర చరిత్రలోనే.నియోజకవర్గంలో మా కుటుంబం గురించి తెలియని వారు ఉండరు.మా కుటుంబం అంటే రాష్ట్ర చరిత్రలోనే ఉన్నాము కొంతమంది గాలి మాటలు మాట్లాడి లేనిపోని ఆరోపణలు చేస్తున్నారు ఆరోపణలు చేస్తున్న అన్ని చూస్తే ఊరికే ఉన్నాం ఎందుకంటే గొడవలు మాకు కొత్త కాదు మా కుటుంబంలో 1983 నుంచి. శాసనసభలో మేము ఎప్పుడూ ఉంటాం రెచ్చగొట్టే వ్యాకులకు దూరంగా ఉన్నామంటే కేవలం మా కుటుంబాన్ని ఎవరు ఏమి చేయలేరు మమ్మల్ని నమ్ముకున్న కార్యకర్తలను ఇబ్బందులు గురి చేస్తున్నారని మేము బాధపడుతున్నాము గతంలో జరిగిన దానిని మరిచిపోయి మనమందరం కలిసికట్టుగా ఉండి మరల ప్రక్షేత్రంలో నేను ఎమ్మెల్యేగా ఫస్ట్ సారి. 5000 ఓట్లతో ఓడిపోయి 40 వేల ఓట్లతో గెలిచాను మరలా ఇప్పుడు ఓటమి వలన నాలో ఉన్న తప్పులు తెలుసుకొని కార్యకర్తల కోసం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ కత్రిమల చెన్నకేశవరెడ్డి పాల్యం నారాయణరెడ్డి అనిమిరెడ్డి. గౌస్. ఈశ్వర్ రెడ్డి చుక్కల సూరి.తుల్లా భాయ్. దేవేంద్ర. సల్లు. జనార్దన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.పురంధర్ రెడ్డి.నరసింహులు. కొండూరు బబ్లు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన ఆమ్లెట్ మస్తాన్

గుంతకల్లు , సూర్య వాస్తవం: అనంతపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులుడిజి ఆమ్లెట్ మస్తాన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు. మన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ని ఆయన స్వగృహంలో కలవడం జరిగినది. చంద్రబాబు నాయుడు కి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసినందుకు శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం, శాలువాలతో సత్కరించి, శ్రీకృష్ణుని విగ్రహాము బహుకరించడం జరిగినది. అలాగే గురువారం నారా భువనేశ్వరి జన్మ దిన సందర్భంగా విజయవాడ కనకదుర్గమ్మ సన్నిధిలో పూజలు చేయించి నారా భువనేశ్వరి అమ్మగారు నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని కోరుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో గుంతకల్ మార్కండేయ గుడి అధ్యక్షులు కే.నారాయణస్వామి నియోజకవర్గ కార్యదర్శి మోహన్ యాదవ్ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హోటల్ అసోసియేషన్ నాయకులు కిష్టప్ప గుంతకల్ తెలుగు యువత నాయకులు చిరంజీవి తెలుగుదేశం పార్టీ వీరాభిమాని వెంకటేష్ వంశీ వెంకీ ఆటో యూనియన్ నాయకులు నాగరాజు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక కార్యకర్త వాల్మీకి లక్ష్మీనారాయణ అంజి అమర్నాథ్ తెలుగుదేశం పార్టీ మైనార్టీ నేత శామీర్ పాల్గొనడం జరిగినది.



## గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ముక్కా వరలక్ష్మి

పెనగలూరు, సూర్య వాస్తవం : పెనగలూరు మండలం , కొండూరు పంచాయతీ, ఎలక చర్ల గ్రామం-గట్టు వారి పల్లి గ్రామంలోని శ్రీ గంగమ్మ తల్లి జాతరలో రైల్వేకోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బొజ్జ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి, బత్తిన వేణుగోపాల్ రెడ్డి,శ్రీనాదం జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, రాజు కుంట నరసింహ,కావుటూరు గజేంద్ర నాయుడు, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్,డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని, తదితరులు పాల్గొన్నారు.



# రాయలసీమ

## కడప, అనంతపురం, చిత్తూరు

## ఘనంగా ఐఎంఎం మహబూబ్ బాషా జన్మదిన వేడుకలు

-ఎమ్మెల్యే ,ఎంపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వైనం





అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) :టిడిపి మైనార్టీ నాయకుడు ఐ.ఎం.ఎం మహబూబ్ బాషా జన్మదిన వేడుకలు గురువారం నాడు ఘనంగా నిర్వహించారు. స్థానిక టీడీపీ కార్యాలయం అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్ ఆదేశాల మేరకు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. అనంతరం అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో కేక్ కట్ చేసి ఐఎంఎం భాషకు పుష్పగుచ్ఛాన్ని అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు. పార్టీ నేతలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతులు సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోండి



పత్తికొండ సూర్య వాస్తవం: పత్తికొండ మండలంలో వ్యవసాయ సహకార పరపతి సంఘం సభ్యులుగా ఉన్న రైతులు సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని కార్య నిర్వహణ అధికారి కె.యేసు ప్రవక్త మీడియాకు తెలిపారు. రైతుల భూమి పాసుబుక్, ఆధార్, పాన్ కార్డుల జిరాక్సతో పాటు రెండు ఫోటోలు పీ.ఏఏ.సీ.యస్ సిబ్బందికి అందజేస్తే సభ్యత్వాలను ఆన్లైన్లో నమోదు చేస్తామన్నారు. రెన్యువల్ చేసుకొని రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు వర్తించవని తెలిపారు.

## కేంద్ర కరువు బృందం కు వినతి పత్రం సమర్పించిన అనంతపురం ఎంపీ



అనంతపురం క్రైం ( సూర్య వాస్తవం) : కేంద్ర కరువు బృందం అధికారులతో గురువారము నాడు అనంతపురం పార్లమెంట్ సభ్యులు సమావేశమైయ్యారు. ఈ రబీ సిజన్లో అనంతపురం జిల్లాలో రైతులు దాదాపు 250 కోట్ల రూపాయలు వ్యవసాయంలో పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయిన విషయాన్ని అధికారులకు వివరించి, పంట నష్టపోయిన రైతులకు 140 కోట్ల రూపాయలు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని వినతి పత్రం అందజేశారు

## సేవ్ వాటర్- సేవ్ లైఫ్ అవగాహన ర్యాలీ

పూతలపట్టు( సూర్య ,వాస్తవం): పూతలపట్టు మండలం గొడుగు చింత పంచాయతీ జడ్పీ హైస్కూల్ లో గురువారం విద్యార్థిని విద్యార్థులకు సేవ్ వాటర్... సేవ్ లైఫ్ పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో జడ్పీ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ ఈ విశ్వంలో సమస్త జీవకోటికి నీరే ప్రాణదారం నీరు ఎక్కడుంటే ఆహ్లాదం వెల్లువిరుస్తుందన్నారు. పల్లెకైనా పట్నానికైనా నీరు ఎంతో అవసరమన్నారు. అభివృద్ధి విస్తరణలో కూడా ఎంతో నీటి ప్రాధాన్యత ఉందన్నారు. అలాగే గ్రామపంచాయతీ కార్యదర్శి శ్రీదేవి విద్యార్థుల దగ్గర నీరు పై స్లొగన్స్ చెప్పించారు. పురవీధుల్లో తిరుగుతూ వర్షపు నీటిని ఒడిసి పట్టాలని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ సత్య ప్రభావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాను ప్రసాద్, వేణు తన పల్లి పంచాయితీ కార్యదర్శి ఝాన్సీ, వెల్ఫేర్ అసిస్టెంట్ సత్య ప్రభావతి, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భాను ప్రసాద్ ,గ్రామస్తులు ర్యాలీలో పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన సేవలందించాలి

## ఘనంగా రెవిన్యూ దినోత్సవం : సిద్దవటం తహశీల్దార్ మురాషావలి




సిద్దవటం, సూర్య వాస్తవం : రెవిన్యూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలందించాలని సిద్దవటం తహశీల్దార్ మురాషావలి సిబ్బందికి సూచించారు. మండలకేంద్రమైన సిద్దవటంలో తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రెవిన్యూ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. మొదటగా 1786 సంవత్సరంలో భారత దేశంలో రెవిన్యూ బోర్డు ఏర్పడిందన్నారు. నాటి నుంచి నేటి వరకు రెవిన్యూ శాఖ కీలకంగా ఉందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో రెవిన్యూ శాఖ ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించడంతో పాటుగా ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, కరోనా సమయంలో కీలకంగా వ్యవహరించిందన్నారు. ప్రజలను రెవిన్యూ సిబ్బంది కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా వారి పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది రెవిన్యూ దినోత్సవంగా ప్రకటిస్తూ జీఓ నెంబర్ 81 జారీ చేయడం జరిగిందన్నారు. డిప్యూటీ తహసీల్దార్ మాధవి లత మాట్లాడుతూ రెవిన్యూ శాఖకు ఒక దినోత్సవాన్ని ప్రభుత్వం ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. రెవిన్యూ సిబ్బంది ప్రజలతో మమేకమై సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు 24ఐ7 అందుబాటులో ఉండేది రెవిన్యూ శాఖ అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ మాధవిలత, ఏఎస్ఓ శివ ప్రసాద్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ అనురాధ, సీనియర్ అసిస్టెంట్ చంద్ర, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, వీఆర్వో లు, వీఆర్ఎ లు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండాలి : డిఆర్వో సత్యనారాయణ



అన్నమయ్య సూర్య వాస్తవం : ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండాలని డిఆర్ఓ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు రెవిన్యూ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి సత్యనారాయణ మాట్లాడుతూ...ప్రజా సమస్యలు పరిష్కరించడంలో రెవిన్యూ యంత్రాంగా ఎల్లప్పుడు ముందుండి ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలు పరిష్కరించాలన్నారు. ప్రతి సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి వచ్చే అర్జీలపై రెవెన్యూ అధికారులు సిబ్బంది వెంటనే స్పందించి సమస్యలు పరిష్కరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా సమస్యలు ఎప్పుడైతే తగ్గుతాయో ఆరోజు రెవిన్యూ వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేసినట్లని తమ అమూల్యమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. అన్నమయ్య జిల్లాలోని రెవెన్యూ అధికారులందరూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. డిప్యూటీ తహసిల్దార్ నరసింహ కుమార్ మాట్లాడుతూ....జి ఒ నెంబర్ 81ని తీసుకవచ్చి జూన్ 20 న రెవిన్యూ డే గా జరుపుకోవడానికి కృషి చేసిన బొప్పరాజు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రెసిడెంట్ ఏపీ ఆర్ ఎస్ ఏ జనరల్ సెక్రటరీ రమేష్ లకు జిల్లా రెవిన్యూ సిబ్బంది తరపున కృతజ్ఞతలు తెలిపారు.1953 లో మొదలై ప్రజలకు అందుబాటులో ఉంటూ వారితో మమేకమై వారి కొరకు పని చేసే వ్యవస్థ రెవిన్యూ వ్యవస్థ అన్నారు. కోడి కూయక మునుపే నిద్రలేచి చిమ్మ చీకటి వరకు ప్రజాసేవకే పని చేసే వారే రెవిన్యూ ఉద్యోగులని, జనన, మరణ, కుల ధ్రువీకారణ,రైతుల భూముల ఘనంకాలు నిర్వహిస్తూ పనిచేసే వ్యవస్థ తాహసీల్దార్ వ్యవస్థ అని గుర్తుచేశారు. ప్రజా సమస్యల పరిస్కార వేదికలో వచ్చే సమస్యలపై రెవెన్యూ మరింత మెరుగ్గా పనిచేసి వచ్చే రెవిన్యూ డే లోగా ప్రజా సమస్యల శాతాన్ని పూర్తీగా తగ్గే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా రెవెన్యూ శాఖలో ఉత్తమసేవలు అందించిన పలువురు విశ్రాంత ఉద్యోగులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో గోవిందు, గ్రామ, మండల, జిల్లా రెవిన్యూ అధికారులు కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారం కోసమే ప్రత్యేక గ్రామసభలు



లక్కిరెడ్డిపల్లె, సూర్య వాస్తవం : గ్రామంలోని సమస్యలు పరిష్కారం కోసమే ప్రత్యేక గ్రామ సభ ఏర్పాటు చేస్తున్నట్లు ఈఓపిఆర్డి పట్నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామంలో ప్రత్యేక గ్రామసభలు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా గ్రామంలోని సమస్యలు అధికారుల దృష్టికి తీసుకురావాలని ప్రజలను అడగగా గ్రామస్తులు జోక్యం చేసుకొని గ్రామంలో ముఖ్యంగా త్రాగునీరు, వీధి దీపాలు, మురుగు కాలవలు, ఉపాధి పనులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు. అలాగే దండేవాండ్లపల్లెకు రోడ్లు ఏర్పాటు చేయాలని దండేవాండ్లపల్లె గ్రామస్తులు అధికారులను కోరారు. హరిజనవాడలో సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని ప్రధాన రోడ్డు నుంచి హరిజన వాడలోకి రోడ్డు ఏర్పాటు చేయాలని వారు కోరారు.వీధి దీపాలు ఏర్పాటు చేయాలని రాత్రి వేళలో దార్లల్లో విషపురుగులు తిరుగుతుంటాయని వీధిదీపాలు త్వరితగతిన ఏర్పాటు చేయాలని గ్రామస్తులు అధికారులను కోరారు. డ్వాక్రా సంఘాల మహిళలు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సక్రమంగా చెల్లించి కొత్త రుణాలు తీసుకోవాలని ఏపీఎం నిరంజన్ తెలిపారు. అడిగిన ప్రతి కూలీకి ఉపాధి పనులు కల్పించాలని సర్పంచ్ భూదేవమ్మ ఉపాధి సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, ఏపీవో పెంచలయ్య, మాజీ జడ్పిటిసి మోహన్ రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ ని కలసి న రైల్వే కోడూరు ఇంచార్జ్ ముక్కా రూపానందరెడ్డీ

రాజంపేట డివిజన్, సూర్య వాస్తవం: ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని కలిసి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన రైల్వే కోడూరు టిడిపి ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి అనంతరం పవన్ కళ్యాణ్ తో వారికి కేటాయించిన పంచాతిరాజ్, గ్రామీణఅభివృద్ధి ,నీటి సరఫరా, పర్యావరణ, అటవీ శాఖ మరియు సైన్స్ మరియు టెక్నాలజీ శాఖల గురించి చర్చించి, రైల్వే కోడూరు అభివృద్ధి కి అన్ని విధాలుగా సహకరిస్తానని డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు.



## విద్యతోనే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యం

### –పద్మ మహిళ మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు
### –36 దళిత కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ

ఖాజీపేట, సూర్య వాస్తవం: బడుగు బలహీన వర్గాలు అభ్యున్నతి చెందాలంటే విద్య తోనే సాధ్యమని పద్మ మహిళ మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు పేర్కొన్నారు. మండల కేంద్రమైన ఖాజీపేట లోని కే.బుద్దయ పల్లి గ్రామంలో గురువారం రోజున 36 దళిత కుటుంబాలకు పద్మ మహిళ మండలి అధ్యక్షురాలు చిన్న అమ్ములు ఆధ్వర్యంలో దుప్పట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పద్మ మహిళ మండలి ఏర్పడింది బడుగు బలహీన వర్గాలకు సేవ చేసేందుకే అని అన్నారు ప్రతి సంవత్సరం తమ పరిధిలోని పాఠశాలలో విద్యార్థులకు విద్యాసామాగ్రిని పంపిణీ చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.ముఖ్యంగా మహిళలు తమ పిల్లలను పాఠశాలలకు పంపించాలని కోరారు. మునుముందు కూడా పేద ప్రజలకు సేవ చేసేందుకు మా సంస్థ సిద్ధంగా ఉంటారని అన్నారు.ఈ కార్యక్రమంలో జీవారత్నం,ప్రమీల తదితరులు పాల్గొన్నారు.




## ఏపీలో నెల రోజుల్లో ఆర్టీసీ ఉచిత ప్రయాణం: మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి



అన్నమయ్య జిల్లా సూర్య వాస్తవం :ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రములో మరో నెల రోజుల్లో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని మంత్రి రామ్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. దీనిపై ఇప్పటికే కసరత్తు ప్రారంభించినట్లు చెప్పారు. 'వైసీపీ హయాంలో ఒక్క కొత్త బస్సు కూడా కొనలేదు. ఉన్న బస్సులనే యథావిధిగా కొనసాగించారు. ఆర్టీసీ మనుగడ కాపాడేందుకు కృషి చేస్తామని, ఆర్టీసీ ఉద్యోగులు, ప్రయాణికులను కాపాడుకునే బాధ్యత మాపై ఉంది' అని ఆయన పేర్కొన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహాన్ని తొలగించవద్దు: తులసిరెడ్డి

కడప బ్యూరో సూర్య వాస్తవం : యోగి వేమన విశ్వవిద్యాలయం ప్రాంగణం నుంచి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కొందరు టీడీపీ నాయకులు తొలగించాలని వైస్ ఛాన్సలర్ కు వినతిపత్రం అందించడం శోచనీయమని తులసిరెడ్డి అన్నారు. వైఎస్ఆర్ యోగివేమన విశ్వవిద్యాలయ వ్యవస్థాపకుడని, దాదాపు 16 ఏళ్ల నుంచి ఆయన విగ్రహాన్ని ప్రతిష్టించబడి ఉందన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ వంటి పథకాల ద్వారా విద్యా రంగానికి ఆయన చేసిన సేవలు అమోఘమన్నారు. అలాంటి నాయకుని విగ్రహాన్ని తొలగించడం సబబు కాదని ఆయన పేర్కొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 238వ రెవెన్యూ దినోత్సవం

### –తహశీల్దార్ ఉమారాణి



దువ్వూరు, సూర్య వాస్తవం :మండల తహసిల్దార్ కార్యాలయంలో 238వ రెవెన్యూ దినోత్సవం ఘనంగా నిర్వహించినట్లు తాసిల్దార్ ఉమారాణి పేర్కొన్నారు. గురువారము మండల కార్యాలయంలో తహసిల్దార్ ఉమారాణి ఆధ్వర్యంలో రెవెన్యూ దినోత్సవం సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ ఉమారాణి మాట్లాడుతూ 1786వ సంవత్సరం జూన్ నెల 20 వతేదీన అప్పటి బ్రిటిష్ పాలకులు ఏర్పాటు చేశారన్నారు.238 వ రెవిన్యూ దినోత్సవం వేడుకలు నిర్వహించడం చాలా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వి ఆర్ ఓ సానేపల్లె బయపురెడ్డి ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, ఆర్ ఐ, వీఆర్వోలు, మండల సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు

## హర్ష టయోటా షోరూమ్‌ని ప్రారంభించిన ముక్కా వరలక్ష్మి



రాజంపేట టౌన్ సూర్య వాస్తవం : రాజంపేట బైపాస్ రోడ్డు నందు హర్ష టయోటా షోరూమ్ మేనేజ్మెంట్ ఆహ్వానం మేరకు నూతన ప్రారంభోత్సవానికి రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట తెలుగు దేశం పార్టీ నాయకులు సుగవాసి బాలసుబ్రమణ్యం, , టయోటా విపి మోహన్ కృష్ణ, సేల్స్ మేనేజర్ కాజా హుస్సేన్, అసిస్టెంట్ మేనేజర్ శివకోటి, టయోటా స్టేట్ హెడ్ నిఖిల్ బత్తిన వేణుగోపాల్ రెడ్డి, శ్రీనాదం జగదీశ్వర్ రెడ్డి, ముక్కా రజనీకాంత్ రెడ్డి, రాజు కుంట నరసింహ, కావుటూరు గజేంద్ర నాయుడు, వెంకటేష్ ఆచారి, అన్నెపు మహేష్, వెంకటేష్ యాదవ్, ధర్మ తేజ, డాక్టర్ వేణుగోపాల్, అరవ నాని తదితరులు పాల్గొన్నారు

## గంగమ్మ తల్లి జాతర మహోత్సవంలో బత్యాల



రాజంపేట టౌన్ , సూర్య వాస్తవం : గురువారం రాజంపేట మండలం తాళ్లపాక పంచాయతీ సిద్దలపల్లి రాసపల్లి గ్రామంలో శ్రీ గంగమ్మ తల్లి జాతర మహోత్సవం సందర్భంగా టిడిపి నేతలు తెలుగుయువత పార్లమెంట్ అధికార ప్రతినిది జగదాభి పాండురాజు మరియు బూత్ కన్వీనర్ జగతాభి రాజేంద్ర రాజు ఆహ్వానం మేరకు విచ్చేసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ ఎమ్మెల్సీ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ బత్యాల చంగల్ రాయుడు ఈ సందర్భంగా వారు ఆయనను శాలువాలు కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అనంతరం వారి ఇంట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక విందులో పాల్గొన్నారు..ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సినిమా

## పుష్ప రిలీజ్ రోజే ఛావా విడుదల రెంటిలోనూ రష్మికే హీరోయిన్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న కలిసి నటిస్తున్న సినిమా 'పుష్ప - 2 ది రూల్'. సుకుమార్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 15న రిలీజ్ కాలవాల్సి ఉండగా, షూటింగ్ ఆలస్యంతో డిసెంబర్ 6కు మార్చారు. అయితే, రష్మిక మాత్రం ఈ విషయంలో అసంతృప్తిగా ఉన్నారట. ఎందుకు అంటే.'ఛావా' కూడా అదేరోజు.. రిలీజ్ కాబోతోంది. పుష్ప' సినిమాతో పాన్ ఇండియా స్టార్ అయిపోయింది రష్మిక. దీంతో ఆమె ఫాలోయింగ్ పెరిగిపోయింది. ఆ సినిమా తర్వాత వరుస అవాకాశాలతో దూసుకుపోతోంది. పుష్ప తర్వాత మరో భారీ హిట్ సినిమా 'యానిమల్'. దీంతో రష్మికకు బాలీవుడ్ లో కూడా విపరీతమైన ఫాలోయింగ్ పెరిగిపోయింది. వరుస ప్రాజెక్ట్ లతో బిజీ బిజీగా ఉంది. విక్కీ కౌశల్ తో ఆమె నటించిన సినిమా 'ఛావా'. ఛత్రపతి శివాజి జీవిత కథ ఆధారంగా ఈసినిమా తెరకెక్కుతోంది. అయితే, ఆ సినిమా కూడా డిసెంబర్ 6నే రిలీజ్ అవుతుందట. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని, ఏదో ఒక సినిమాపై ఎఫెక్ట్ పడే అవకాశం ఉందని భావిస్తున్నారట రష్మిక. రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి. 'పుష్ప' ఇప్పటికే బాలీవుడ్ ని షేక్ చేయడం, ఛత్రపతి శివాజీ లాంటి పవర్ ఫుల్ కథ కావడంతో రెండు సినిమాలపై భారీ అంచనాలు ఉన్నాయి ప్రేక్షకుల్లో. రెండు సినిమాల మధ్య పోటీ ఉంటుందని అనుకుంటున్నారట. అయితే బీ టౌన్ లో వినిపిస్తున్న మరో వార్త ఏంటంటే? 'ఛావా' సినిమాని పోస్ట్ పోన్ చేసే యోచనలో ఉన్నారట మేకర్స్. పుష్ప - 2' సినిమా నుంచి రిలీజైన రెండు పాటలు, అల్లు అర్జున్ లుక్ అన్నీ ప్రేక్షకులను తెగ ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా బన్నీ ఫ్యాన్స్ అయితే ఫిదా అయిపోయారు. దీంతో ఎప్పుడెప్పుడు సినిమా రిలీజ్ అవుతుందా అని వెయిట్ చేశారు చాలామంది. అయితే, ఇప్పుడు దాన్ని పోస్ట్ పోన్ చేస్తూ ప్రకటించారు. దానికి కారణం కూడా చెప్పింది మైత్రీ మూవీ మేకర్స్. సినిమా షూటింగ్ ఇంకా పెండింగ్ ఉందని, పోస్ట్ ప్రొడక్షన్ కి కూడా టైం పడుతుందని, క్వాలిటీ సినిమాని ప్రేక్షకులకు అందించాలనే ఉద్దేశంతోనే సినిమా పోస్ట్ పోన్ చేసినట్లు చెప్పింది. సుకుమార్ దర్శకత్వం వహించిన 'పుష్ప' బాక్సాఆఫీస్ రికార్డులను బద్దలు కొట్టింది. అటు నార్త్ లో కూడా ఈసినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇక ఈ సినిమాలో అల్లు అర్జున్, రష్మిక మందన్న జంటగా నటించారు. 'పుష్ప 2'లో మలయాళ స్టార్ హీరో ఫహాద్ ఫాజిల్, కన్నడ హీరో ధనుంజయ్, సునీల్, అనసూయ భరద్వాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. దేవి శ్రీప్రసాద్ సంగీతాన్ని అందించారు. ఇప్పటికే రిలీజైన రెండు పాటలు ప్రేక్షకులను అలరిస్తున్నాయి.

## నా ఫస్ట్ క్రష్ అతనే.. అది ఇప్పటికీ మర్చిపోలేను.. రీమాసేన్ క్రేజీ కామెంట్స్



చిత్రం సినిమాతో చాలా మంది నటీనటులు ఇండస్ట్రీకి పరిచయం అయ్యారు. ఉదయ్ కిరణ్, రీమాసేన్ జంటగా నటించిన ఈ సినిమాకు తేజ దర్శకత్వం వహించారు. ఈ సినిమాతో ఉదయ్ కిరణ్ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. లవర్ బాయ్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు. చిత్రం సినిమా తర్వాత మరోసారి తేజ దర్శకత్వంలో సినిమాలో చేశాడు ఉదయ్. చిత్రం సినిమా తర్వాత రీమాసేన్ క్రేజ్ కూడా పెరిగిపోయింది. వరుసగా సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా మారిపోయింది. రీమాసేన్ ఎక్కువగా తమిళ్ భాషల్లో సినిమాలు చేసి ప్రేక్షకులను అలరించింది. తెలుగు, హిందీలోనూ నటించింది. రీమా సేన్ వ్యాపారవేత్త శివ్ కరణ్ సింగ్‌ను 2012లో వివాహం చేసుకుంది. చిత్రం సినిమా ప్రేక్షకులను విపరీతంగా మెప్పించింది. అప్పట్లో కుర్రాళ్ళు ఈ సినిమాను ఎగబడి చూశారు. ఈ సినిమా అప్పటిలో ఊపు ఊపేసింది. ఈ సినిమాతో ఈ ఇద్దరి జోడీ ప్రేక్షకులను మెప్పించింది. ఈ ఇద్దరూ జోడీ చిత్రం సినిమా తర్వాత మనసంతా నువ్వే సినిమాలో కలిసి నటించారు. ఇక ఈ అమ్మడు హీరోయిన్ గా తెలుగులో సీమ సింహం, అదృష్టం, వీడే, నీతో వస్తా, నీ మనసు నాకు తెలుసు, అంజి సినిమాలు చేసింది. ఆతర్వాత పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బంగారం, యమగోల మళ్లీ మొదలైంది, ముగ్గురు అనే సినిమాల్లో కనిపించింది. ఇక పెళ్లి చేసుకొని సినిమాలకు దూరం అయ్యింది ఈ చిన్నది. రీమా సేన్ వ్యాపారవేత్త శివ్ కరణ్ సింగ్‌ను 2012 లో వివాహం చేసుకుంది. సోషల్ మీడియాలో రీమాసేన్ చాలా యాక్టివ్ గా ఉంటుంది. తన ఫ్యామిలీ ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ప్రేక్షకులను మెప్పిస్తుంది. ఇటీవల రీమాసేన్ ఓ ఇంటర్వ్యూలో చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. స్కూల్ టైమ్‌లోనే రీమాకి ఫస్ట్ క్రష్ ఉండేదట.. ఆ అబ్బాయి చాలా అందంగా , ఫెయిర్ గా ఉండేవాడట. నిజానికి అలా ఫెయిర్ గా ఉండేవాళ్ళు తనకు అంతగా నచ్చరని.. కానీ అతను మాత్రం బాగా నచ్చాడు అని తెలిపింది. అతన్ని చూస్తూ అలానే ఉండిపోయేదట.. ఒకేసారి పార్టీలో రెడ్ కలర్ షర్ట్ బ్లాక్ కలర్ జాకెట్ వేసుకున్నాడట అతని చూస్తూ పడిపోయాను.. అతని ఫేస్ ఇప్పుడు గుర్తులేదు కానీ అతని లుక్ మాత్రం ఎప్పటికి మర్చిపోలేను.. అతని డ్రెస్ గుర్తుండిపోయింది అని చెప్పుకొచ్చింది. గతంలో ఓ ఇంటర్వ్యూలో రీమాసేన్ మాట్లాడుతూ ఈ కామెంట్స్ చేసింది.

# ఆరోగ్యం

## ఈ పండు అమృతంతో సమానం..!



ఆప్రికాట్ తినడానికి చాలా రుచిగా ఉం టుంది. ముఖ్యంగా ఎండిన ఆప్రికాట్ రుచి చాలా బాగుంటుంది. ఆరోగ్యానికి చాలా ప్రయోజనకరమైన పండు,డ్రై ఫ్రూట్. డ్రై ఆప్రికాట్లు మిమ్మల్ని ఆరోగ్యవంతంగా చేయ డంలో, అనేక వ్యాధులను దూరం చేయడంలో సహాయపడతాయి. దీంతో శరీరానికి సమృ ద్ధిగా పోషకాలు అందుతాయి. ఆప్రికాట్‌లో ప్రోటీన్, కార్బోహైడ్రేట్, ఫైబర్, కాల్షియం, ఐరన్, విటమిన్ ఎ మరియు విటమిన్ సి పుష్కలంగా ఉన్నాయి. కెరోటినాయిడ్స్ వంటి ఫైటోకెమికల్స్ ఎండిన ఆప్రికాట్‌లలో కూడా కనిపిస్తాయి. ఈ పోషకాలన్నీ ఆరోగ్యానికి మేలు చేస్తాయి.ఈ తినడం వల్ల ఏయే వ్యాధులను నయం చేయడంలో సహాయపడుతుందో తెలుసుకుందాం.ఆప్రికాట్లలో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది పేగు కదలికల్ని మెరుగుపర్చడం ద్వారా మలబద్ధకం సమస్యను నివారిస్తుంది. మలబద్ధకంతో బాధపడుతున్నవారు ఈ పండు తినడం చాలా మంచిది. ఆప్రికాట్‌లో విటమిన్ ఎ పుష్కలంగా లభిస్తుంది. ఇది కంటిచూపును మెరుగుపర్చడంలో సహాయపడుతుంది. ఫ్రీరాడికల్స్ వల్ల జరిగే నష్టం నుంచి కాపాడుతుంది. ఆప్రికాట్‌లోని ఫైబర్ రక్తంలో కొలెస్ట్రాల్ కరిగించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. కొలెస్ట్రాల్ తగ్గాలనుకునే వారు కూడా ఆప్రికాట్ తినొచ్చు.ఎముకల బలానికి అవసరమయ్యే కాల్షియం, ఐరన్, రాగి, మాంగనీస్, ఫాస్పరస్ వంటి ఆవశ్యక మూలాలు ఆప్రికాట్లలో పుష్కలంగా ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యాన్ని కాపాడతాయి. ఆప్రికాట్లలో రోగనిరోధక శక్తిని పెంపొందించే అనేక పోషకాలు ఉన్నాయి. ఇవి ఇమ్యూనిటీ పవర్ పెంచి అనేక అనారోగ్య సమస్యల నుంచి బయటపడేస్తాయి. ఆప్రికాట్లలో ఐరన్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఎర్ర రక్తకణాల ఉత్పత్తికి దోహదపడుతుంది. తద్వారా రక్తహీనతకు చెక్ పెట్టవచ్చు. ఆప్రికాట్లలో శరీరానికి వేడి నుంచి ఉపశమనం అందించే లక్షణాలు ఉన్నాయి. అలాగే ఇందులోని యాంటీఇంఫ్లమేటరీ లక్షణాలు వాపు, నొప్పి వంటి వాటిని తగ్గిస్తాయి. ఆప్రికాట్లలో విటమిన్ సి, విటమిన్ ఎతో పాటు ఫైటో న్యూట్రియెంట్స్ ఎక్కువగా ఉంటాయి.

## బెండకాయను నానబెట్టిన నీళ్లు తాగితే షుగర్ పరార్






బెండకాయలను చాలా మంది ఇష్టంగా తింటారు. ముఖ్యంగా బెండకాయ వేపుడు, పులుసు ఇలా రకరకాల రుచు ల్లో చేసుకుని ఆరగిస్తుంటారు భోజన ప్రియులు. కానీ, బెండకాయలను వేయించి తినడం వల్ల శరీరానికి పోషకాలు అంతగా అందవట. అయితే, బెండకాయలను ఇతర మార్గాల్లో తింటే పోషకాలు ఎక్కువగా లభిస్తాయి అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా 30 ఏళ్ల పైబడిన పురుషుల శరీరంపై ఇది గొప్ప ప్రభావాన్ని చూపుతుంది. బెండ.. అనేక వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడడమే కాకుండా శరీరాన్ని పునరుజ్జీవింపజేస్తుంది. ముఖ్యంగా బెండకాయలను రాత్రంతా నీటిలో నానబెట్టిన నీటిని పరగడుపునే తాగితే ఆరోగ్యానికి ఎంతో మంచిదంటున్నారు పోషకాహార నిపుణులు. బెండకాయలను కట్ చేసి, నీళ్లు నిండుగాపోసి నానబెట్టాలి. ఈ నీటిలో యాంటీ డయాబెటిక్ లక్షణాలు అధికంగా ఉంటాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయపడుతుంది. ఈ నీళ్లు జీర్ణక్రియకు కూడా సహాయపడతాయి. అపానవాయువు, గ్యాస్‌ను దూరం చేస్తుంది, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. ఇందులో ఉండే విటమిన్ సి, ఫ్లేవనాయిడ్స్ శరీరానికి పోషకాలను అందిస్తుంది. బెండకాయలు నానబెట్టిన నీరు తాగడం వలన చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. తద్వారా గుండె జబ్బులను నివారించడంలో కూడా సహాయపడుతుంది. ఎముకలను కూడా దృఢపరుస్తుంది. కాబట్టి ప్రతి రోజూ 300 మి.లీ నీళ్లలో కాసిన్ని బెండకాయ ముక్కలను నానబెట్టి ఉదయాన్నే తాగితే కొద్ది రోజుల్లోనే మార్పు గమనిస్తారు.

# క్రీడలు

## గంభీర్‌తోపాటు కోచ్‌గా రామన్.. ఆలోచనలో బీసీసీఐ



టీమ్‌ఇండియా ప్రధాన కోచ్ రేసు ఆసక్తికరంగా సాగుతోంది. ఇప్పటివరకు కేవలం గౌతమ్ గంభీర్ మాత్రమే ఉన్నాడని భావిస్తే.. మాజీ క్రికెటర్ డబ్ల్యూవీ రామన్ కూడా బీసీసీఐ ఇంటర్వ్యూకి వెళ్లాడు. తన ప్రణాళికలను గంభీర్ వివరించగా.. భారత క్రికెట్ అభివృద్ధి కోసం రామన్ రోడ్‌మ్యాప్‌ను బీసీసీఐకి సమర్పించినట్లు తెలిసింది. గంభీర్ ఐపీఎల్‌లో లఖ్‌నవూ, కోల్‌కతాకు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించిన అనుభవం ఉంది. రామన్ అండర్-19తోపాటు భారత మహిళా జట్టు కోచ్‌గా కూడా పనిచేశాడు. దీంతో ఎవరిని తీసుకోవాలనే సంక్లిష్ట పరిస్థితుల్లో బీసీసీఐ ఉన్నట్లు క్రికెట్ వర్గాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో ఇప్పుడు మరో వార్త చక్కర్లు కొడుతోంది. "భారత మాజీ క్రికెటర్లు రామన్, గౌతమ్‌గంభీర్ సేవలను వినియోగించుకునేందుకు క్రికెట్ బోర్డు ఆలోచన చేస్తున్నట్లుంది. గంభీర్‌ను ప్రధాన కోచ్‌గా చేసి.. రామన్‌ను బ్యాటింగ్ కోచ్‌గా లేదా సుదీర్ఘ ఫార్మాట్ కోచ్‌గా నియమించాలని భావిస్తోంది. వీరిద్దరి వల్ల టీమ్‌ఇండియా క్రికెట్ మరింత వృద్ధి చెందే అవకాశం ఉంది. రామన్ ఇప్పటికే అండర్-19, భారత్ జట్లకు కోచ్‌గా పని చేశాడు. ఇప్పుడు ఆటగాళ్లతో మంచి సంబంధాలే ఉన్నాయి. ఇప్పుడు టీ20 వరల్డ్ కప్ ముగిశాక.. రాబోయే 15 నెలల్లో భారత్ ఎక్కువగా వన్డేలు, టెస్టులు ఆడాల్సిఉంది" అని క్రీడా వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం టీమ్‌ఇండియా కోచ్‌గా ఉన్న రాహుల్ ద్రవిడ్ సేవలు టీ20 ప్రపంచకప్ వరకు మాత్రమే ఉంటాయి. జులై 1 నుంచి కొత్త కోచ్ బాధ్యతలు స్వీకరించాల్సి ఉంటుంది. దీంతో బీసీసీఐ ఈ నెలాఖరుకు నూతన కోచ్ ఎవరనేది ప్రకటించనుంది. ద్రవిడ్ కొనసాగేందుకు ఆసక్తి చూపకపోవడంతో కొత్త కోచ్ నియామకం తప్పట్లేదు.

## నాలుగో అంతస్తు నుంచి దూకి.. మాజీ క్రికెటర్ ఆత్మహత్య



భారత మాజీ క్రికెటర్ డేవిడ్ జాన్సన్ (52) అనుమానాస్పద పరిస్థితుల్లో మృతిచెందారు. బెంగళూరులోని తన ఇంటి బాల్కనీ నుంచి కిందపడటం వల్ల తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ మరణించినట్లు కర్ణాటక రాష్ట్ర క్రికెట్ సంఘం ప్రతినిధులు వెల్లడించారు. ఆయన ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు."అపార్ట్‌మెంట్‌లోని నాలుగో ఫ్లోర్‌లో జాన్సన్ ఉంటారు. అతడు బాల్కనీలో నుంచి కిందపడిపోయినట్లు సమాచారం అందింది. వెంటనే ఆసుపత్రికి తరలించారు. అప్పటికే జాన్సన్ మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు" అని కేఎస్‌సీఏ ప్రకటించింది. జాన్సన్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. జాన్సన్ తాను ఉండే ఇంటికి సమీపంలోనే ఓ కోచింగ్ అకాడమీని నిర్వహిస్తున్నట్లు సమాచారం. అయితే, అదేమీ సరిగ్గా నడవకపోవడంతో నష్టాలు వచ్చాయి. దాంతో మానసికంగా ఇబ్బందులు పడినట్లు తెలుస్తోంది. ఆరోగ్య సమస్యలూ తలెత్తడంతో జాన్సన్ ఆత్మహత్యకు పాల్పడి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. "కొత్తనూర్‌లోని కనకశ్రీ లేఔట్‌లోని అపార్ట్‌మెంట్ నాలుగో అంతస్తు నుంచి జారి పడినట్లు మాకు సమాచారం అందింది. అయితే, అక్కడి పరిస్థితులను చూస్తే ఆత్మహత్య చేసుకున్నట్లు అనుమానంగా ఉంది. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం" అని పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. భారత్ తరపున రెండు టెస్టులు ఆడిన జాన్సన్.. 39 ఫస్ట్‌క్లాస్ మ్యాచుల్లోనూ ప్రాతినిధ్యం వహించాడు. కర్ణాటక క్రికెట్ సంఘం బౌలింగ్ యూనిట్‌లో కీలక పాత్ర పోషించాడు. భారత మాజీ క్రికెటర్లు అనిల్ కుంబ్లే, జవగళ్ శ్రీనాథ్, వెంకటేశ్ ప్రసాద్, దొడ్డ గణేశ్ తదితరులతో కలిసి ఆడాడు. ఈ సందర్భంగా జాన్సన్ మృతిపై మాజీలు షాక్‌కు గురయ్యారు. తమ సంతాపాన్ని తెలియజేశారు.

## అలా ఆడితేనే రెండేళ్లుగా నెంబర్ వన్ ర్యాంక్..: సూర్యకుమార్ యాదవ్



టీ20 ఫార్మాట్‌లో భారత ఆటగాడు సూర్యకుమార్ యాదవ్ టాప్ ర్యాంకర్. టీ20 ప్రపంచకప్ తొలి రెండు మ్యాచు ల్లో పెద్దగా రాణించ లేదు. దీంతో అతడిపై విమర్శలు వచ్చాయి. కానీ, కీలకమైన యూఎస్ఏతో మ్యాచ్‌లో మాత్రం హాఫ్ సెంచరీ సాధించి భారత్‌ను గెలిపించాడు. పరుగులు చేసేం దుకు కఠినంగా ఉన్న అమెరికా పిచ్‌లపై ఆచితూచి ఆడాడు. ఇప్పుడు భారత్ సూపర్-8 కోసం విండీస్‌కు చేరుకుంది. ఇక్కడ బ్యాటర్లకు పిచ్ నుంచి సహకారం లభిస్తుంది. సూర్య నుంచి మరోసారి భారీ ఇన్నింగ్స్ రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ క్రమంలో తన ఆటతీరుపై సూర్య ఆసక్తికర విషయాలను వెల్లడించాడు. "ర్యాంకుల్లో నెంబర్‌వన్‌గా రెండేళ్ల నుంచి ఉన్నామంటే.. కేవలం దూకుడుగా ఆడటంతోనే సాధ్యం కాదు. విభిన్న పరిస్థితుల్లో మ్యాచ్‌కు అనుగుణంగా ఆడాల్సి ఉంటుంది. జట్టు అవసరాలను గమనించి బ్యాటింగ్ చేయాలి. బంతి ఎలా స్పందిస్తుందో అర్థంకాని సమయంలో ఆడటం చాలా కష్టం. మన బ్యాటింగ్‌పై పూర్తి అవగాహన ఉన్న బౌలర్లకు చిక్కకుండా పరుగులు రాబట్టాలంటే కాస్త ఓర్పు అవసరం. సహచర బ్యాటర్‌తో మాట్లాడుతూ ఇన్నింగ్స్‌ను ముందుకు తీసుకెళ్లాలి.


# ఏపీలో స్టూడియోల నిర్మాణానికి ముందుకు రావాలి: మంత్రి కందుల దుర్గేష్



అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : అద్భుతమైన ప్రకృతి వనరులు ఉన్న రాష్ట్రం ఏపీ అని పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. అధికార యంత్రాంగంతో కలిసి రాష్ట్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేస్తానని వెల్లడించారు. పర్యాటకశాఖ మంత్రిగా సచివాలయం రెండో బ్లాక్‌లో కందుల దుర్గేష్ బాధ్యతలు చేపట్టారు. ఎకో టూరిజం, టెంపుల్ టూరిజం, అడ్వెంచర్ టూరిజం వంటి వాటిని విస్తృతంగా ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. పర్యాటక ప్రాంతాలుగా విరాజిల్లాల్సిన ప్రాంతాలను వైకాపా ప్రభుత్వం విస్మరించిందన్నారు. అదృష్టవశాత్తూ రాష్ట్ర ప్రజానీకం వైకాపాకి గట్టిగా బుద్ధి చెప్పారన్నారు. పర్యాటక రంగాన్ని ఉపయోగించుకొని నిధులు సమకూర్చుకునే విధంగా ప్రయత్నం చేస్తామని స్పష్టం చేశారు. కోనసీమ సహా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో అనేక సినిమా షూటింగ్‌లు జరిగాయని, రాబోయే రోజుల్లో కోనసీమను అద్భుతంగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. సినిమా షూటింగ్‌లు పెరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఏపీలో స్టూడియోల నిర్మాణం కోసం ముందుకు రావాలని నిర్మాతలకు ఆహ్వానం పలికారు. రాబోయే రోజుల్లో పర్యాటక రంగానికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు.

# ఏపీలో ముగ్గురు సీనియర్ ఐపీఎస్‌ల బదిలీ

అమరావతి, జూన్ 20 (సూర్య వాస్తవం) : ముగ్గురు సీనియర్ ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ ఇన్‌ఛార్జి డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డిని ప్రింటింగ్ అండ్ స్టేషనరీ కమిషనర్‌గా నియమించింది. అతుల్ సింగ్‌కు ఏసీబీ డీజీగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించింది. సాధారణ పరిపాలనశాఖకు రిపోర్టు చేయాలని పీవీ సునీల్‌కుమార్‌కు ఆదేశాలిచ్చింది. శంకబ్రత బాగ్చీకి అగ్నిమాపకశాఖ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. రిశాంత్‌రెడ్డిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ప్రస్తుతం ఆయన కౌంటర్ ఇంటెలిజెన్స్ సెల్ ఎస్పీగా ఉన్నారు. ఎర్రచందనం టాస్క్‌ఫోర్స్ బాధ్యతల నుంచీ రిశాంత్‌ను రిలీవ్ చేసింది.









IRS PUBLICATIONS, 13-2-819-2, RAMBO RESIDENCE, RTC BUS STAND ROAD, SRINIVAS NAGAR, ANANTAPUR ANANTAPUR,
ANDHRA PRADESH, 515001 GSTIN: 37AAJFI5233N1ZY TEL:7672042522 - EDITOR : M. IRSHAD BAIG - CELL - 918500425222.